


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

## గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 19 అక్టోబర్ 2025 పేజీలు 13



అమరవీరుల సంస్మరణ దినోత్సవం

విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమర వీరుల త్యాగాలను స్మరించుకుందాం

రాంగోపాల్‌పేట్ పోలీస్ స్టేషన్

| | |
|---|---|
| S. RASHMI PERUMAL, IPS DCP North Zone | Dr. P. ASHOK Adl. DCP |
| ACP: S. SAIDHAIAH | SHO: T. NARSING RAO |
| DI: RAJA SHEKHAR | Admin SI : N. NARSING RAO |
| SI: S. LAXMI NARAYANA | SI: K. GANGHADAR |
| SI: M. GAYATRI DEVI | DSI: VENKATAIAH |

STAFF RAMGOPALPET PS

HAWKS OF PARADISE
FOOD COURT
SECUNDERABAD.

పోలీసు అమరవీరుల దినోత్సవం

BEGUMPET POLICE STATION

| | |
|---|---|
| P. SAIDULU, SHO | G. SRINIVAS DI |
| T. SREEDHAR Admin SI, | SHAIK SHAFI SI |
| CH. SRAVAN KUMAR SI | P. GOUTAMI REDDY SI, |
| K. SACHIDANANDAM DSI, | STAFF |

KIMS-SUNSHINE HOSPITALS

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

తేది 15-10-2025 నుండి 21-10-2025 వరకు

గోపాలపురం పోలీస్ స్టేషన్

S. RASHMI PERUMAL IPS, DCP, North Zone

P. SUBBAIAH ACP, M. MADHU KUMAR SHO

C. SRINIVASULU DI, VENUGOPAL Admn. SI,

SURESH SI, SUBBA RAO SI, MADHAVI SI

HOTEL SAGAR GRAND
(LUXURY & DELUXE ROOMS)

పోలీసు అమరవీరుల దినోత్సవం

తుకారాంగేట్ పోలీస్ స్టేషన్

S. RASHMI PERUMAL, IPS DCP North Zone

Dr. P. ASHOK Addl. DCP

P. SUBAIAH ACP Gopalapuram Div.

| | |
|---|---|
| SRIKANTH REDDY, SHO | P KIRAN KUMAR REDDY Admin SI, |
| G RAMAKRISHNA SI | ,S YASHODHAR SI, |
| G RAMYA SI, | STAFF |

Shenoy HOSPITALS SINCE 1963

New advancements.New hope

www.shenoyhospitals.com

10-3-4, Entrenchment Road, East Marredpally, Opp. Playground, Secunderabad-500 026.

Ph: 040 41519999, E-mail: info@shenoyhospitals.com

సూర్య
www.suryaa.com

ఆదివారం
19 అక్టోబర్ 2025

# బిసి బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చాలి

## పార్లమెంట్‌లో ఆమోదింప చేయాలి

### బిసి బంద్ కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్ నేలపాటి రామారావు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని బిసి బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చి పార్లమెంట్‌లో ఆమోదింప చేయాలని హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్ నేలపాటి రామారావు డిమాండ్ చేశారు. టి. పిసిసి క్యాంపెయిన్ కమిటి చైర్మన్ మదుయాష్కి గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తెలంగాణ బంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ చౌరస్తాలో జరిగిన రస్తారోకో కార్యక్రమంలో పాల్గొన్న నేలపాటి మాట్లాడుతూ బిసిలకు రిజర్వేషన్ విషయంలో బిజెపి ద్వంద వైఖరి అవలంబిస్తుందన్నారు. బిజెపి ఒక వైపు 42 శాతం రిజర్వేషన్లను రాష్ట్రంలో సమర్దిస్తు కేంద్రంలో వ్యతిరేకించడం తో పాటు గవర్నర్ చేత శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించి పంపిన బిల్లును నాన్చి బిసిలకు 42 శాతం రిజర్వేషన్ రాకుండా అడ్డుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ పాశం అశోక్‌గౌడ్, బుడ్డ సత్యనారాయణ, సాయికిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రినగర్ ఫేస్ – 2 కాలనీ అభివృద్ధి– సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

### కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ ఫేస్ – 2 కాలనీ నూతన కార్యవర్గం ఏర్పడిన సందర్భాన్ని పురస్కరించుకొని కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న పలు సమస్యలను కార్పోరేటర్‌కు వివరిస్తు వినతి పత్రం సమర్పించారు. స్పందించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మాట్లాడుతూ త్వరలోనే కాలనీలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు చందన్‌నాయక్, ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, ట్రెజరర్ శరత్‌బాబు, ఉపాధ్యక్షులు నవీన్‌కుమార్, సుధాకర్, జాయింట్ సెక్రటరీ గణేష్‌యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లేష్‌గౌడ్, లీగల్ అడ్వైజర్ చంద్రశేఖర్, శంకర్, కార్యవర్గ సభ్యులు ఖాజా హుస్సేన్, ఏడుకొండలు, బుర్రహుద్దీన్, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు న్యాయం చేయాలని హెచ్‌సియు బస్ డిపో వద్ద బిఆర్ఎస్,బీజేపీ,బిసి జేఏసీ ఆధ్వర్యంలో నిరసన




కొండాపూర్,మేజర్ న్యూస్ : బి.సి డిక్లరేషన్ పేరుతో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అసాధ్యమైన హామీ ఇచ్చి ప్రజలకు చేసిందేమీ లేక, ప్రజలు ఎక్కడ ఓటుతో బుద్ధి చెబుతారో అనే భయంతో సాధ్యం కాదని తెలిసినా జి.ఓ డ్రామా కు తెరలేపి, కేంద్ర ప్రభుత్వం పై కావాలని నిందలు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ కపటనాటకాలకు నిరసనగా బి.సి సంఘాలు ఏకమై తెలంగాణ రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చాయని బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవి కుమార్ యాదవ్ అన్నారు. బంద్ కార్యక్రమంలో భాగంగా హెచ్.సి.యు డిపో వద్ద,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా బీసీ సంఘం నాయకులు శేఖర్ సాగర్ ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్నా కార్యక్రమంలో బస్సులను బయట పోనివ్వకుండా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి బి.సి డిక్లరేషన్ పేరుతో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అసాధ్యమైన హామీ ఇచ్చి బి.సి లను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. 1990 నుండి వివిధ సందర్భాల్లో రిజర్వేషన్లు 50% మించడానికి వీలులేదు అని సుప్రీం కోర్టు 8 సార్లు తీర్పు ఇచ్చిన విషయం తెలిసినా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని జి.ఓ పేరుతో డ్రామాకు తెరలేపి బి.సి లను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. కోర్టుకు వెళ్తే స్టే వస్తుందని తెలిసికూడా కామారెడ్డి డిక్లరేషన్ ను ఎన్నికల హామీలో చేర్చి అధికారంలోకి వచ్చాక 20 నెలలు సైలెంట్ గా ఉండి, తప్పనిసరిగా ఎన్నికలు నిర్వహించాలని కోర్టు ఆదేశాల నేపథ్యంలో హడావిడి మొదలుపెట్టి %+హా% ఇచ్చి స్టే ఇస్తారని తెలిసి కూడా డ్రామాలు ఆడారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం పై నిందలు మోపే బదులు కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బీసీ లకి 42 శాతం మంత్రి పదవులు ఇచ్చి నిరూపించుకోవాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ యాదవ్, ఆంజనేయులు సాగర్ , తిరుపతయ్య , రమేష్, రాజు శెట్టి, హనుమంతు నాయక్ , అరవింద్ ,వెంకటేశ్వర్లు రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బైక్‌ల చోరీకి పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు చేసిన మియాపూర్ పోలీసులు





మియాపూర్,మేజర్ న్యూస్ : ఇళ్ల తాళాలు పగలగొట్టి ఇండ్లల్లో దొంగతనాలు, బైకు దొంగతనాలు చేస్తున్న ఓ వ్యక్తిని చందానగర్ పోలీసులు ఎట్టకేలకు అదుపులోకి తీసుకుని కేసును ఛేదించారు. ఈ మేరకు విలేకరుల సమావేశంలో పోలీసులు వివరాలను వెల్లడించారు. నారాయణపేట జిల్లా మరికల్ మండలం జిన్నారం గ్రామానికి చెందిన ముద్దంగి భీమేష్ ఇళ్ల తాళాలను పగలగొట్టి ఇళ్లలో దొంగతనాలు చేయడంతోపాటు ద్విచక్ర వాహనాలను సైతం దొంగిలిస్తున్నాడు. ఈ క్రమంలోనే ఈ నెల 18వ తేదీన అనుమానాస్పద స్థితిలో సంచరిస్తున్న భీమేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా అతను చేసిన నేరాలను అంగీకరించాడు. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఇంటి దొంగతనం, 2 మోటార్ సైకిళ్ల దొంగతనానికి అతను పాల్పడ్డాడు. అలాగే దుండిగల్, మక్తల్, చైతన్యపురి, హయత్‌నగర్ తదితర ప్రాంతాల్లోనూ ఇళ్ల దొంగతనాలు, బైక్ దొంగతనాలకు పాల్పడ్డాడని పోలీసులు తెలిపారు. ఈ మేరకు అతని నుంచి 2 మోటార్ సైకిళ్లు, 8 గ్రాముల బంగారం, 200 గ్రాముల వెండి ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకుని అతన్ని రిమాండ్‌కు తరలించారు. భీమేష్ గతంలో మొత్తం 42 కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చాడని పోలీసులు తెలిపారు. నిందితున్ని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన చందానగర్ క్రైమ్ సిబ్బందిని మాదాపూర్ డీసీపీ, మియాపూర్ ఏసీపీ అభినందించారు.

# 29న హైదరాబాద్ టెక్ సమ్మిట్ 2025

### కీబో టెక్ సాఫ్ట్‌వేర్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ రషీద్ సుట్టారి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : విద్యార్థులు, స్టార్టప్ సీఈఓ ల మధ్య సంబంధ బాంధవ్యాలు పెరిగేందుకు హైదరాబాద్ టెక్ సమ్మిట్ 2025 నిర్వహిస్తున్నామని కీబో టెక్ సాఫ్ట్వేర్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ రషీద్ సుట్టారి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సారా సుట్టారి తో కలిసి సయ్యద్ రషీద్ సుట్టారి మాట్లాడారు. ఈ సమ్మిట్ ను ఈనెల 29న ఎఫ్ టి సి సి ఐ, రెడ్ హిల్స్ నందు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇందులో ఇండస్ట్రీ నిపుణులు అధ్యాపకులు పరిశోధకులు, విద్యార్థులు స్టార్టపులు పాల్గొని తమ ఆలోచనలు, ఆవిష్కరణలను పంచుకుంటారని చెప్పారు. దేశ విదేశాల నుంచి ప్రముఖులు, సాఫ్ట్వేర్ దిగ్గజాలు, పారిశ్రామికవేత్తలు అనుసంధానంగా పాల్గొననున్నట్లు చెప్పారు. మరిన్ని వివరాల కోసం డబ్ల్యు డబ్ల్యు. కి బయోటిక్ సమ్మిట్. ఇన్ లేదా హెచ్ టిటిపి :// డబ్ల్యు డబ్ల్యు . కి బయోటిక్ సమ్మిట్. ఇన్ ను సంప్రదించాలని కోరారు. ఈ సందర్భంగా సమ్మిట్ గోడపత్రికను ఆవిష్కరించారు.

# 26న మ్యాడమ్ అంజయ్య హాల్లో దసరా మిలాప్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈనెల 26న కాచిగూడ చౌరస్తాలోని మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహమునందు, మ్యాడమ్ అంజయ్య హాలులో దసరా మిల్ ఆఫ్ 025 నిర్వహిస్తున్నట్లు అరుంధతియ బంధు సేవ మండలి నేతలు ప్రకటించారు. శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సేవ మండలి అధ్యక్షుడు జి ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి సత్యేంద్ర కృష్ణలు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బంధు రత్న, వైద్య ఆరోగ్య మంత్రి దామోదర్ రాజనర్సింహ, సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు అట్లూరి లక్ష్మణ్, మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర రంగాల ప్రముఖులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు, మాదిగల ఆరాధ్య దైవం, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కు అరుంధతీయ బంధు సేవా మండలి తరపున బంధురత్న బిరుదును ప్రధానం చేస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం వివాహ సదస్సు సైతం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కనుక అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా కార్యక్రమం ఆవిష్కరించారు. ఈ సమావేశంలో గ్రేటర్ అధ్యక్షుడు బి నరసింగరావు, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, జాయింట్ సెక్రెటరీ వెంకటేశ్వర ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.




శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో జిల్లా గణేశ్ నేత, కుమార్ యాదవ్, ఏకాంత గౌడ్, అమ్రేష్ గౌడ్ జ్ఞేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బిసి బంధ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆల్విన్ కాలనీ జలకన్య హొటల్ వద్ద ప్రొఫెసర్ జయశంకర్ సార్ నివాళులర్పిపించి బైక్ ర్యాలీగా బయలుదేరి ఎలమ్మబండ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజి విగ్రహానికీ పులమాల వేసి మహంకాళి నగర్ సర్కిల్ లో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్కి బీసీ న్యాయబద్ధమైన హక్కు వినతిపత్రం అందజేశారు. తదంతరం వివేకానంద నగర్ మెయిన్ రోడ్డులో బీసీ రిజర్వేషన్ తొమ్మిదవ షెడ్యూల్ లో పొందుపరిచిన 42 శాతం అమలు అయ్యే విధంగా అన్ని పార్టీలు చొరవ చూపేవిధంగా చర్యాలు కొనసాగాలని బీసీ బంద్ కు మద్దతు తెలుపుతూ బీసీ జెఏసి ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు.

# కాలానుగుణంగా మారిన దీపావళి గిఫ్టింగ్ బంగారం నుంచి బిట్‌కాయిన్ వరకు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దీపావళి పండుగ దగ్గర పడుతున్న క్రమంలో, బంగారం నుంచి బిట్‌కాయిన్ వరకు గిఫ్టింగ్ ట్రెండ్స్ మారుతూ ఉన్నాయి. పాత కాలంలో భారతీయులు దీపావళికి బంగారం, బంగారు ఆభరణాలను సంపద మరియు ఆర్థిక భరోసా కోసం బహుకరిస్తూ వచ్చారు. బంగారం విలువను నిలుపుతూ, ద్రవ్యోల్బణం సమయంలో పెట్టుబడులను కాపాడే ఉత్తమ మార్గంగా గుర్తించబడింది. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. మ్యూచువల్ ఫండ్స్, ఇన్సూరెన్స్ లాంటి గిఫ్ట్స్ తర్వాత, నూతన ఇన్వెస్టర్లు బిట్‌కాయిన్ వంటి క్రిప్టోల వైపు ఆకర్షితులవుతున్నారు. బిట్‌కాయిన్ పరిమిత లభ్యత, డిజిటల్ పారదర్శకత, దీర్ఘకాలంలో పెరుగుతున్న సామర్థ్యం ద్వారా ప్రజలను ఆకట్టుకుంటోంది. 2025లో గోల్డ్ రేట్లు పెరుగుతూ ఉండగా, బిట్‌కాయిన్ ఉన్నత ఓలటాలిటీ ఉన్నప్పటికీ, పెట్టుబడికి మంచి అవకాశాన్ని ఇస్తోంది. ఇప్పటికీ బంగారం పూర్తిగా క్రిప్టో స్థానాన్ని నింపలేదు. ఫైనాన్షియల్ సంస్థలు, ఉదాహరణకు బ్లాక్ రాక్, తమ పోర్ట్‌ఫోలియోలో 1-2 శాతం క్రిప్టో పెట్టుబడులను సూచిస్తున్నారు, కొన్ని సందర్భాల్లో గరిష్టంగా 6 శాతం వరకు. గోల్డ్ బలమైన ఫౌండేషన్‌ను అందిస్తే, బిట్‌కాయిన్ వంటి క్రిప్టోలు ఫ్లెక్సిబిలిటీ, లిక్విడిటీ, అధిక రాబడులను జోడిస్తాయి.

జియోటస్ సీఈవో విక్రమ్ సుబ్బురాజ్ ప్రకారం, ఇప్పుడు గోల్డ్ మరియు బిట్‌కాయిన్ భాగస్వాములుగా మారాయని ఇన్వెస్టర్లు గమనించాలి. దీపావళి గిఫ్టింగ్ కూడా సంప్రదాయ బంగారం నుంచి క్రిప్టో తరహా పెట్టుబడుల వైపు మళ్లుతూ, ఆర్థిక భవిష్యత్తును మెరుగుపరచే దిశగా అభివృద్ధి చెందుతోంది.

# కొల్లూరు సర్కిల్ ఎస్‌హెచ్‌ఓ గణేష్ పటేల్ పాల్గొన్న బేకర్స్ ఫన్ దీపావళి సంబరాలు




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కొల్లూరు సర్కిల్ ఎస్‌హెచ్‌ఓ గణేష్ పటేల్ బేకర్స్ ఫన్ దీపావళి సంబరాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లలు, పెద్దలకు సురక్షితంగా దీపావళి జరుపుకోవాలని పిలుపునిచ్చారు. తెల్లాపూర్‌లోని బేకర్స్ ఫన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన కేక్ కట్ చేసి, పిల్లలకు ఉచిత టపాసులు పంపిణీ చేశారు. సేఫ్ క్రాకర్స్ ద్వారా వెలిగించిన కాంతి, పెద్ద పెద్ద చిచ్చుబుడ్లా వచ్చిన కాంతితో పిల్లలు ఆహ్లాదంగా కేరింతలు కొట్టారు. బేకర్స్ ఫన్ నిర్వాహకులు తెలిపారు, ఈ సేఫ్ క్రాకర్స్ కేవలం కాంతిని మాత్రమే ఇస్తాయి, ఏ విధమైన హానికరమైన ప్రభావం కలిగించవు. దీపావళి వారాంతం (శని, ఆది, సోమ) బేకర్స్ ఫన్ అన్ని ఔట్‌లెట్లలో కేకులు, ఇతర పదార్థాలపై 10 శాతం తగ్గింపుతో అందుబాటులో ఉంటాయని ప్రకటించారు. ఈ సందర్భంగా బేకర్స్ ఫన్ వ్యవస్థాపకులు శేషు , "ప్రతి ఒక్కరూ ఇంట్లోనే దీపావళి జరుపుకుంటారు. అయితే బేకర్స్ ఫన్ అందరికీ ఒకే చోట కలిసి పండుగ జరుపుకునే వేదికగా మారాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాము. ప్రజల ఆదరణ చాలా బాగుంది" అని తెలిపారు. 34 ఏళ్ల చరిత్ర కలిగిన బేకర్స్ ఫన్ కొత్త రూపంలో జెన్ జీ కస్టమర్లను ఆకర్షిస్తూ, బేకరీ ఉత్పత్తులను కాఫీ, ఐస్ క్రీమ్‌లతో కలిపి ప్రత్యేకమైన ఆధునిక అనుభవాన్ని అందిస్తోంది. అఫోర్డబుల్ లగ్జరీగా పేరొందిన ఈ బ్రాండ్ ఫ్రాంచైజీ అవకాశాలను కూడా అందిస్తూ అన్ని ఔట్‌లెట్లలో స్థిరమైన నాణ్యతను నిలబెడుతోంది.




ఖైరతాబాద్ జిల్లా డి.సీ.సీ అధ్యక్ష ఎన్నిక కోసమై శనివారం లేక్ వ్యూ బంజారా ఫంక్షన్ హాల్ జిల్లా ముఖ్య నాయకులు కార్యకర్తలతో విస్తృత సాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ( సివిల్) కన్వీనర్ మరియు ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఏఐసీసీ పరిశీలకుడు శక్తి సిన్హ్ గోహిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు రోహిన్ రెడ్డి, జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, పి విజయ రెడ్డి (కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఖైరతాబాద్ నియోజకవర్గము, కార్పొరేటర్ ఖైరతాబాద్ డివిజన్), పలువురు కార్పొరేటర్లు ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మేజర్ న్యూస్/ హైదరాబాద్

# 42 శాతం రిజర్వేషన్ల అమలు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది

- బి.సి. కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు - ఏబీసీ బంధ్ విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన వకుళాభరణం



సోమాజిగూడ/మేజర్ న్యూస్:రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థలు, విద్యా రంగం, ఉద్యోగాల్లో అమలు చేయాల్సిన భాధ్యత రేవంత్ ప్రభుత్వంపైనే ఉందని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు .ఈ బీసీ బంధ్ ప్రజల స్పందన బీసీ సమాజం ఆవేదనకు ప్రతిబింబమని ఆయన సూచించారు. చట్టబద్ధమైన విధానాలు పూర్తి చేసి, హైకోర్టుకు తగిన వివరణ ఇవ్వాల్సిన సమయంలోనూ, తగిన నివేదికలు, ఆధారాలను సమర్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన సూచించారు. "న్యాయవ్యవస్థను తప్పుపట్టడం సముచితం కాదు" అని ఆయన పేర్కొన్నారు. బీసీ బంధ్ లో భాగంగా బీసీ కుల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు కాటం నర్సింహ యాదవ్, బీసీ అధ్యయన వేదిక అధ్యక్షుడు ఎం. మారుతి ప్రసాద్‌తో కలిసి ఖైరతాబాద్ చౌరస్తా వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా బీసీ కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా గట్టిగా నినాదాలు చేశారు. కొంతసేపు అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

డా. వకుళాభరణం మాట్లాడుతూ, రాష్ట్రంలోని బీసీ సమాజం పట్ల అన్ని రాజకీయ శక్తులు అనుకూలంగా ఉన్నప్పటికీ, ప్రభుత్వం మాత్రం రహస్య అజెండాతో అన్యాయం చేస్తోందని ఆయన సూచించారు. "బీసీల హక్కులను బలి చేసి రాజకీయ లాభాలు ఆశించే ప్రయత్నం ఎప్పటికీ విజయవంతం కాదని చరిత్ర నిరూపించింది" అని ఆయన హెచ్చరించారు.

"బీసీల రిజర్వేషన్లను కాపాడటంలో ప్రభుత్వం తన నిబద్ధతను నిరూపించుకోవాలి. బీసీ హక్కుల కోసం భేదాలు పక్కనబెట్టి ఐక్యంగా నిలబడితేనే న్యాయం సాధ్యమవుతుంది" అని ఆయన సూచించారు.

బీసీ బంధ్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఇప్పటికీ రేవంత్ ప్రభుత్వం ఇతరులపై నెపం వేసి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తోందని, ప్రజలు ఇకపై అలాంటి రాజకీయ ఆటలను సహించరని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, నగర ఇన్‌ఛార్జ్ టి.సి. శ్రవణ్ కుమార్, రుక్మిణి, రెణుక, మోహన్ గౌడ్, రమేష్, ఎన్. శ్రీనివాస్, కె. రఘు తదితరులతో పాటు భారీ ఎత్తున తరలివచ్చిన బీసీ సంఘాల నాయకులు కూడా పాల్గొన్నారు.

# దీపావళి ముందు హిందూ స్మశాన వాటికల్లో శుభ్రతా కార్యక్రమం ప్రారంభం

## ఏస్మశాన వాటికల సేవా సంఘం ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లో పిచ్చిమొక్కల తొలగింపు, లైటింగ్ ఏర్పాటు

సోమాజిగూడ/మేజర్ న్యూస్: దీపావళి పండుగ సమీపిస్తున్న సందర్భంలో తమ పూర్వీకుల సమాధులను శుభ్రం చేసి పూజలు చేసే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ, బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12, 13లోని హిందూ స్మశాన వాటికల్లో విస్తృత శుభ్రతా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం స్మశాన వాటికల సేవా సంఘం ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా కొనసాగుతుండగా, రేపటితో ఈ కార్యక్రమం పూర్తవుతుందని సంఘం అధ్యక్షులు ఎం.ఎస్. రవీందర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ, "దీపావళి పండుగ పూర్వీకుల స్మరణతో అనుసంధానమై ఉంటుంది. స్మశాన వాటికల పరిశుభ్రత హిందువుల మనోభావాలకు సంబంధించిన విషయం. ఈ పనులు సమయానికి పూర్తి కావడం కోసం నెలరోజుల క్రితమే జిహెచ్ఎంసి అధికారులు, మేయర్ గద్వాల విజయలక్ష్మి గారిని కలిసి వినతిపత్రాలు సమర్పించాం. వారి సహకారంతో పనులు వేగంగా పూర్తవుతున్నాయి," అని చెప్పారు. సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్. విజయకృష్ణ మాట్లాడుతూ, "స్మశాన వాటికల్లో పాములు, విషపూరిత క్రిమికీటకాలు ఉండే ప్రమాదం ఉండటంతో, లైటింగ్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేస్తున్నాం. అలాగే పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను జి. హెచ్ .ఎం.సి



అధికారులు, మేయర్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే, చింతల బస్తీ, ప్రేమ్‌నగర్, వీర్‌నగర్ బస్తీల పంచాయతీ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ త్వరలో పూర్తిచేయనున్నాం," అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్‌నగర్ ప్రధాన కార్యదర్శి, స్మశాన వాటికల సేవా సంఘం కార్యవర్గ సభ్యులు కె. భగవాన్ దాస్, ఆర్గనైజర్ సతీష్, కోశాధికారి జి.ఆర్.కె. రాజు తదితరులు పాల్గొన్నారు.

# రెండో త్రైమాసికంలో హెచ్‌ఎఫ్‌సీఎల్ అద్భుత ఫలితాలు

## - రూ.1,043.34 కోట్ల ఆదాయం నమోదు

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: టెలికాం, డిఫెన్స్ రంగాల్లో అగ్రగామి హెచ్‌ఎఫ్‌సీఎల్ లిమిటెడ్ (హెచ్‌ఎఫ్‌సీఎల్) 2025 - 26 రెండో త్రైమాసికంలో రూ.1,043.34 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. ఇది గత త్రైమాసికంతో పోలిస్తే 19.78 శాతం వృద్ధిని సాధించింది. ప్రాథమిక లాభం (ఈబీఐటీడీఏ) రూ.42.93 కోట్ల నుంచి దాదాపు ఐదు రెట్లు పెరిగి రూ.203.37 కోట్లకు చేరింది. ఈ మార్జిన్ కూడా 4.93 నుంచి 19.49 శాతానికి పెరిగింది. పన్నుల తర్వాత లాభం (పీఏటీ) రూ.29.30 కోట్ల నష్టం నుంచి రూ.71.92 కోట్ల లాభానికి మారింది. ఇది కంపెనీ గణనీయమైన వృద్ధిని సూచిస్తుంది. ఈ సందర్భంగా హెచ్‌ఎఫ్‌సీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ మహేంద్ర నహతా మాట్లాడుతూ అంతర్జాతీయ వ్యాపారం మా వృద్ధికి ప్రధానంగా దోహదం చేసిందన్నారు. మొదటి త్రైమాసికంలో 24 శాతం ఉండగా రెండో త్రైమాసికంలో మొత్తం ఆదాయంలో 28 శాతం వాటాను నమోదు చేశామన్నారు. గత సంవత్సరం ఇదే కాలంలో (క్యూ2 ఎఫ్వై25) ఇది కేవలం పది శాతం మాత్రమేనన్నారు. ఈ త్రైమాసికంలో ప్రధానంగా ఎగుమతి ఆర్డర్లను సాధించామన్నారు. డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ విభాగంలో గట్టి పురోగతిని నమోదు చేశామన్నారు. ఇది సంస్థ అనుసరిస్తున్న విభిన్న వ్యూహాలు, విజయవంతం అవుతున్న తీరుకు నిదర్శనమన్నారు. ముఖ్యమైన మైలురాళ్లలో థర్మల్ వెపన్ సైట్స్ ఆర్డర్లు పొందడం, భారత సైన్యం కోసం 811 బీఎంపీ-2 ఆర్మర్డ్ ఫైటింగ్ వెహికల్స్ అప్‌గ్రేడేషన్ టెండర్‌లో పాల్గొనడం ఉన్నాయన్నారు. ఇవన్నీ మా అధునాతన సాంకేతిక డిఫెన్స్ పరిష్కారాల రంగంలో పెరుగుతున్న సామర్థ్యాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. రెండో త్రైమాసికంలో మరో ముఖ్య అంశం.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదిత డిఫెన్స్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ కోసం భూమిని కేటాయించడం అన్నారు. ఈ యూనిట్‌లో ఆర్టిలరీ అమెనిషన్ షెల్స్, మల్టీ-మోడ్ హ్యాండ్ గ్రెనేడ్స్ తయారీపై దృష్టి సారించనున్నామన్నారు.

# ఇదేనా ప్రజా పాలన అంటే

జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18): ప్రజల సమస్యలు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం పేరుకే ప్రజా పాలన నిర్వహించిందని, నెలల తరబడి డ్రైనేజీ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడడం, ఇదేనా ప్రజా పాలన అంటే అని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ 20వ వార్డులో గత కొన్ని నెలలుగా డ్రైనేజీ సమస్యతో స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శనివారం స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి శ్రీరామ కాలనీలో పర్యటించి అక్కడి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. నెలల తరబడి డ్రైనేజీ సమస్య పరిష్కారం కాకపోవడంతో మున్సిపల్ అధికారులపై ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE : MEDCHAL-MALKAJGIRI DISTRICT AT : KUSHAIGUDA**
O.S.No. 799 OF 2025
BETWEEN:
Smt Pochampally Renuka and others ...Plaintiffs
And
1 LIC Housing Finance Limited,
2 The Tahasildar, Malkajgiri Mandal
3 All Concerns ...Defendants
NOTICE
To,
Defendant No.3 : All Concerns
Please take notice in the above case which is filed by the Plaintiffs against All Concerned for Declaration to Declare the Plaintiffs are the Legal Heirs of Deceased Pochampally Govind Raj. The Plaintiff No.1 is Mother and Plaintiff No.2 is Brother of deceased Late Pochampally Govind Raj, he died on 01.04.2022 leaving behind the Plaintiff No.1 & 2 as his legal Heirs. The Hon'ble Court posted the above case for appearance of All concerned person(s), on 26.11.2025 either in person (s) or through Advocate(s) at 10-30 A.M. before the Hon'ble I Addl Junior Civil Judge, Medchal-Malkajgiri District, At : Kuchaiguda. Therefore, the concerned persons are requested to appear on 26.11.2025 at 10.30 AM without fail, failing which the matter will be heard and decided on merits.
// BY ORDER OF THE COURT //
**G.MURALI MOHAN,** TS/1069/2005
**M.NARESH P.MOUNIKA**
ADVOCATES
Flat No.G-1, H.NO.12-1-508/B/47, Mallika Nest Apartment, Sripuri Colony, Lalapet, Secunderabad-500040 TS. Cell: 99515 41667.

# బీసీ రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి

## బీసీ బంద్ కార్యక్రమంలో పాల్గొన్న కూకట్‌పల్లి జర్నలిస్టులు




కూకట్ పల్లి మేజర్ న్యూస్: బీసీ రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలనీ కూకట్ పల్లి సర్కిల్ బీసీ జర్నలిస్ట్ అసోసియేషన్ (జేఏసీ)సభ్యులు తొట్ల పరమేష్, కొహీర్ నాగరాజు, దాదే వెంకట్, తేళ్ల హరికృష్ణలు అన్నారు.

తెలంగాణ లో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ల కోసం విడుదల చేసిన జీవోకు చట్టబద్ధత కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని కోరుతూ, శనివారం చేపట్టిన బీసీ బంద్ కార్యక్రమంలో కేపీహెచ్బీ రోడ్ 1 గాంధీ విగ్రహం వద్ద కూకట్ పల్లి జర్నలిస్టులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో జీవో నెంబరు 9 ను విడుదల చేసి ఎన్నికలకు సిద్దం కాగా కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా చట్టబద్ధత కల్పించకుండా తాత్సారం చేస్తుందని విమర్శించారు. "తెలంగాణలో బీసీ వర్గాల సంక్షేమం కోసం జర్నలిస్టులు ఫ్రంట్ లైన్‌లో పనిచేసి సాధించిన విజయాలు గుర్తించాలన్నారు. ఇప్పుడు బీసీ రిజర్వేషన్ సాధనానికి కూడా ఇదే కృషి కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో జర్నలిస్ట్ లు నవీన్, నామాల శ్రీధర్, శ్రీకాంత్, భాస్కర్ చారి, శ్రీకాంత్, గాదె లక్ష్మణ్ గౌడ్, కిషోర్ నరసింహ, శంకర్, గోపీ కురుమ చంద్రశేఖర్, రాము, హరి, వెంకటేష్ నాగరాజు , హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌లో ఆర్టీసీ కార్మికులు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాల జేఏసీ తెలంగాణ రాష్ట్ర బంద్ పిలుపు ఇవ్వడం వల్ల అందుకు ఆర్టీసీ బహుజన వర్కర్స్ యూనియన్ కూడా ఆర్టీసీ లో ఉన్నటువంటి కార్మికులు పూర్తిగా మద్దతు తెలపడం జరిగింది 100% బందుని సక్సెస్ చేయడం జరిగింది వాస్తవానికి బిజెపి ప్రభుత్వం కావాలని బీసీల జీవితాలతో ఆడుకుంటుంది కాబట్టి ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం షెడ్యూల్ 9 పొందుపరిచి పార్లమెంట్లో బిల్లు పెడితే తప్పకుండా వారికి న్యాయం జరుగుతుంది రాజ్యాంగంలో కలిపి తినడం హక్కుల్ని ఇప్పుడున్న ప్రభుత్వాలు కాలరాస్తూ రాజ్యాంగానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవడం ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు గాని భావించాల్సి వస్తుంది కాబట్టి బందు సంపూర్ణంగా జరిగింది దీనికి ఆర్టీసీ కార్మికులు పూర్తి మద్దతు తెలుపడం జరిగింది ఈ యొక్క కార్యక్రమాల్లో పాల్గొన్న వాళ్లు సుద్దాల సురేష్ రామచందర్ సిహెచ్ సంపత్కుమార్ రేణుక స్వరూప కార్మికులు అందరూ కూడా పాల్గొనడం జరిగింది

# బడుగులకు రాజ్యాధికారం లభించే వరకు పోరాడుతాం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలైన బీసీ లకు రాజ్యాధికారం లభించే వరకు పోరాడుతామని సోషలిస్ట్ పార్టీ అఫ్ ఇండియా (యు) వ్యవస్థాపక అధ్యక్షులు బద్రమోని పురుషోత్తం తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ రాష్ట్ర వ్యాప్త బంద్ లో భాగంగా తెలంగాణ డెమోక్రాటిక్ ఫ్రంట్, సోషలిస్ట్ పార్టీ అఫ్ ఇండియా (యు), బహుజన్ ముక్తి పార్టీ తెలంగాణ, తెలంగాణ కమ్యూనిస్ట్ పార్టీల ఆధ్వర్యంలో హైదరాబాద్ బషీర్ బాగ్ నుండి ట్యాంక్ బండ్ అంబెద్కర్ విగ్రహం వరకు ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనలో బద్రమోని పురుషోత్తం తోపాటు బహుజన్ ముక్తి పార్టీ తెలంగాణ అధ్యక్షులు అంసోల్ లక్ష్మణ్, తెలంగాణ, తెలంగాణ కమ్యూనిస్ట్ పార్టీ కార్యదర్శి ఎస్. వెంకట్ స్వామి, ఎస్.పి.ఐ (యు ) నాయకులూ బద్రమోని సుజాత, ఐ. శేఖర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బద్రమోని పురుషోత్తం మాట్లాడుతూ తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించిన బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం రాష్ట్ర బీజేపీ నేతలు గవర్నర్ పై ఒత్తిడి తీసుకురావడంలేదని అయన ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లను పార్లమెంట్ లో ఆమోదించి 9వ షెడ్యూల్లో చేర్చే చట్టసవరణ చేసి చట్టబద్దత కల్పించాలని అయన డిమాండ్ చేసారు.




అంసోల్ లక్ష్మణ్ మాట్లాడుతూ బీసీల జనాభాకు అనుగుణంగా 42 శాతం రిజర్వేషన్లు దక్కే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కేంద్ర ప్రభుత్వంపై సామాజిక, రాజకీయ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి : షేక్ చాంద్ పాషా



కొండాపూర్,మేజర్ న్యూస్ : కొండాపూర్ డివిజన్ శ్రీరామ్ నగర్ లో అపోలో హాస్పిటల్స్ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కాంగ్రెస్ నాయకులు షేక్ చాంద్ పాషా ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో బీపీ, షుగర్, డెంటల్, థైరాడ్, కంటి పరీక్ష కొలెస్ట్రాల్ టెస్టులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. అదే విధంగా ఇటువంటి సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని చాంద్ పాషా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ నిర్వాహకులు మేనేజర్ లావణ్య కి షేక్ చాంద్ పాషా కృతజ్ఞతలు తెలిపారు.

# ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డాక్టర్ లక్ష్మీదేవికి పీహెచ్‌డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని జి.లక్ష్మీదేవిని డాక్టరేట్ వరించింది. రెట్రోవైరల్ వ్యతిరేక మందుల సులువుగా మింగడం కోసం సూత్రీకరణ, అభివృద్ధి, ఘన వ్యాప్తి యొక్క తులనాత్మక మూల్యాంకనం, నానోసస్పెన్షన్స్, సెల్ఫ్-నానోఎమల్సిఫైయింగ్ డెలివరీ సిస్టమ్స్ పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పాతూరి రఘువీర్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ లక్ష్మీదేవి వినూత్న సూత్రీకరణ పద్ధతుల ద్వారా డోలుటెగ్రావిర్ (డీటీజీ) యొక్క ద్రావణీయత, జీవ లభ్యతను మెరుగుపరచడంపై దృష్టి సారించినట్టు తెలియజేశారు. ఘన వ్యాప్తి, నానోసస్పెన్షన్స్, వంటి అధునాతన ఔషధ పంపిణీ వ్యవస్థలు డీటీజీ యొక్క కరగడం, చికిత్సా సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతాయని ఆమె పరిశోధన విజయవంతంగా నిరూపించిందన్నారు. డాక్టర్ లక్ష్మీదేవి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

## నిబంధలను ఉల్లంఘిస్తున్న వాహనదారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక




ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. ట్రాఫిక్ నిబంధనలను పాటించకుండా తమ ఇష్టాఅనుసారం రోడ్లపైకి వస్తున్న ద్వీచక్ర వాహనదారులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా ఎస్ఆర్‌నగర్ ట్రాఫిక్ పోలీసులు శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఎస్సై భీంరావు ఆద్వర్యంలో ఏఎస్సై మీరాజ్ సిబ్బంది రాజీవ్‌నగర్, రాయల్ గార్డెన్స్ చౌరస్తాలలో ద్వీచక్ర వాహనదారుల వద్ద సరైన పత్రాలు ఉన్నాయ అన్న వివరాలను పరిశీలించి పత్రాలు లేకుండా, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేస్తున్న వారి వాహనాలను స్టేషన్‌కు తరలించారు. ఎస్సై భీంరావు మాట్లాడుతూ కమీషనర్ అదేశాలు, ఎన్స్‌పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సూచనల మేరకు నిత్యం 100 వాహనాలను పరిశీలించి ముఖ్యంగా సెల్ ఫోన్ డ్రైవింగ్ ద్వార చోటు చేసుకుంటున్న ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా ట్రాఫిక్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించకుండ రాంగ్ సైడ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ అలాగే హెల్మెట్ ధరించకుండ డ్రైవింగ్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తప్పవని వాహనదారులను ఎస్సై భీంరావు హెచ్చరించారు.

# బిఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు చేసిన మోసాలను ప్రజలకు అర్ధమయ్యేలా వివరించి రాబోయే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఎర్రగడ్డ డివిజన్ లో మెజారిటీ ఓట్లు నమోదు అయ్యేలా కృషి చేయాలని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్యకర్తలకు సూచించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డివిజన్లోని ప్రతి బూతులో ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు గడప గడపకు చేరేలా వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే కాంగ్రెస్ నాయకులు బూతు లెవల్లో దొంగ ఓట్లు నమోదు చేసుకున్న వాటిని బిఆర్ఎస్ నేతలు పట్టుకొని ఎలక్షన్ కమిటీ కూడా ఫిర్యాదు చేశారని అన్నారు. ప్రతి ఒక్క



కార్యకర్త పట్టుదలతో కృషి చేసి బిఆర్ఎస్ పార్టీ గెలిచే విధంగా ప్రతి ఒక్కరు కష్టపడాలి సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, సంజీవ్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ బిజెపి పార్టీలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో ద్వంద వైఖరి అవలంబిస్తున్నారు : బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఈ విషయంలో వెనక్కి తగ్గేదే లేదని టిపిసి సి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. శనివారం బీసీ సంఘాలు నిర్వహించిన బందుకు కాంగ్రెస్ పార్టీ అధికారంగా మద్దతు తెలిపిన తెలిసింది. ఈ మేరకు కూకట్ పల్లి నియోజకవర్గంలో రమేష్ ఆధ్వర్యంలో మూసాపేట్ లోని మున్సిపల్ కార్యాలయం నుంచి కూకట్ పల్లి వై జంక్షన్ వరకు పార్టీ కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. రోడ్డుపై బైఠాయించి బీసీ సంఘాలు వర్ధిల్లాలి బీసీల ఐక్యత వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ బంద్ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీల సైతం పాల్గొని పూర్తి మద్దతు పలికాయి. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ టిఆర్ఎస్ బిజెపి పార్టీలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నాయని ఆయన ధ్వజమెత్తారు. కేంద్రం తలుచుకుంటే ఈ విషయంలో ఐదు నిమిషాల్లో బిల్లు పాస్ చేయవచ్చని కానీ ఉద్దేశపూర్వకంగానే బిల్లును పక్కన పెట్టిందన్నారు. రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికలకు వెళుతుందన్నారు. ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి సందేహం ఉండాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## 'సురభివారధి ఫౌండేషన్' ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పేద ప్రజల సేవకు సురభి వారధి ఫౌండేషన్ అంకితమైం దని ఆ సేవా సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఎంబీ ఆర్ కామేశ్వరరావు తెలిపారు. శనివారం సురభి వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని సీఫెల్ కాలనీలో 10 మంది దివ్యాంగ కుటుంబాలకు రూ 20 వేల ఖర్చు తో నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. పలువురు నిరు పేదలకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ దీపావళి పండుగను పురస్క రించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించామ న్నారు. పేదలు కూడా పండుగను ఆనందం గా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో తమ వంతు గా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. నిరుపేద, అనారోగ్య పరిస్థితుల్లో జీవిస్తున్న దివ్యాంగ కుటుంబాల వారికి అవసరమైన కిరాణా సరుకులను పంపిణీ చేసి నట్లు ఆయన చెప్పారు. ఈ సేవా కార్యక్రమా నికి పలువురు దాతల సహ కారం అందించారని చెప్పారు. ఇందులో భాగంగా ప్రతి కుటుంబానికి 25 రకాల కిరా ణా సరుకులు (ఒక్కొక్కరికి రూ 2000 ల ఖర్చుతో మొత్తం 10 మందికి 20,000 రూపాయల విలువైనవి ) అందజేశామన్నా రు. ఇందులో బియ్యం 10 కిలోలు, కంది పప్పు, టెమరిండ్, వీట్ రవ్వ, ఉప్మారవ్వ, పోహా, వీట్ ఫ్లోర్, చక్కెర, ఉప్పు, ఆయిల్, సర్ఫ్, రిన్, విమ్, సబ్బులు, పల్లి, మిర్చి పౌడ ర్, పసుపు పౌడర్, ధనియాల పౌడర్, పుట్నా ల్ పప్పు, ఎర్ర మిరపకాయ, టీ పొడి తదిత కిరాణా సరుకులను అందజేశామన్నారు. తమ సంస్థ చేసే ఇలాంటి సేవా కార్యక్రమాల కు ఇంకా అనేక మంది దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆర్థికంగా సహకరించాలని ఆయన కోరారు. మీరు అం దించే ఆర్థిక సహా యం మీ తరపున అనాధ ఆశ్రమాల పిల్లల కు, వృద్ధుల భోజనానికి, బట్టలకు, ఆరోగ్య సంబంధిత విషయాలకు ఉపయోగిస్తామ న్నారు. నేటికీ మన సమాజం లో ప్రాథమిక అవసరాలు సరిగా లేని వారు ఎంతో మంది ఇబ్బందులు



పడుతున్నారని తెలిపారు. దాతల నుంచి తమకు వివిధ రూపాలుగా అందుతున్న విరాళాలను కొత్త బట్టలు, మందులు, పుస్తకాలు, కిరాణా సామాగ్రి పంపిణీకి వినియోగిస్తామన్నారు. అలాగే దివ్యాంగులకు, అనాథలకు ఉపయో గపడే విధంగా ఉంటాయన్నారు. ఈ సత్ కార్యాల కు దాతలు ముందుకు వచ్చి తమ వంతు ఆర్థిక సహాయం చేయాలని డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వరరావు కోరారు. ఈ కార్య క్రమంలో సురభి వారధి ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ హేమలత, వెంకట్ రెడ్డి తో పాటు దివ్య, చైతన్య, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలను ఎండగడతాం - ఎల్బీనగర్‌లో బీసీ బంద్ సక్సెస్

▶▶ గంటలకొద్దీ భారీగా ట్రాఫిక్ జాం ▶▶ షాపులను బందు చేయించిన బీసీ ఉద్యమకారులు ▶▶ బందులో పాల్గొన్న జస్టిస్ ఈశ్వరయ్య, టి. చిరంజీవులు రిటైర్డ్ ఐఏఎస్. విశారధన్ మహారాజు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలని జాతీయ బీసీ కమీషన్ మాజీ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర బంద్ శనివారం నాడు జరిగింది. ఎల్ బి నగర్ లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ వద్ద రాస్తారోకో చేస్తున్న బీసీ ఉద్యమకారులకు మద్దతు పలికి మాట్లాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు బీసీలను మోసం చేస్తున్నాయి అని తెలిపారు. ఈ పార్టీలు కుట్రపూరితంగా వ్యవహరించి రిజర్వేషన్లను బీసీలకు దక్కకుండా చేస్తున్నాయని ఆరోపించారు. పార్టీలు చేస్తున్న మోసాలపై బీసీ సమాజం మేలుకోవాలని పిలుపునిచ్చారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ చైర్మన్ టి. చిరంజీవులు మాట్లాడుతూ తెలంగాణలో ఈరోజు జరుగుతున్న బంధు అత్యంత చారిత్రాత్మకమైనదని అన్నారు. బీసీలకు జరుగుతున్న నష్టం ఇక సహించేది లేదని చెప్పారు. అన్ని రంగాల్లో బీసీలకు వాటా సాధించేంతవరకు రాజ్యాధికారం పోరాటాలు చేస్తామని చెప్పారు. రాజకీయ పార్టీలు బీసీల పట్ల తమ కపట వైఖరి మార్చుకోవాలని సూచించారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమించి తాగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అలాగే విశారదన్ మహారాజ్ మాట్లాడుతూ తామెందుకు బందులో పాల్గొంటున్నామో తెలిపారు. బీసీ బంద్ న్యాయ బద్దమైన బంధు అని అందరూ స్వచ్ఛందముగా పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ రింగ్ రోడ్డులోని అన్ని దుకాణాలను ఉద్యమకారులు మూసి వేయించి బంధు పాటించారు. మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నిర్వహించిన రాస్తారోకోతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ స్తంభించింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ బీసీ ఉద్యమ నేతలు బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం వ్యవస్థాపక సభ్యులు చామకూర రాజు, కె.వి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, బీసీ కులాల సమన్వయ వేదిక అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత, బీసీ పొలిటికల్ ఫ్రంట్ నేతలు అయిలి వెంకన్న గౌడ్, దుర్గయ్య గౌడ్, తెలంగాణ బీసీ లాయర్ అసోసియేషన్ అధ్యక్షులు పొన్నం దేవరాజ్ గౌడ్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తం, లతో పాటు బైరి శేఖర్ విశ్వనాథుల పుష్పగిరి, పాండురంగాచారి, శ్రీకాంత్, అనిల్, ఉపేంద్ర యాదవ్, బొల్లంపల్లి ఆంజనేయులు, శ్యామ్ యాదవ్, కొండల్ గౌడ్, గోర శ్యాంసుందర్ గౌడ్, మద్దతు ప్రకటించిన ఎమ్మార్పీఎస్ నాయకులు సుధాకర్ మాదిగ, నక్క యదీశ్వర్, రామ్ నరసింహా గౌడ్, బొంగు రఘు గౌడ్, పాలకూరి అశోక్, సింగారం శ్రీనివాస్ గౌడ్, నారాయణ, బొమ్మ దశరథ నేత, యాదగిరి నేత, అయితగోని రాఘవేందర్, వాసు కె యాదవ్, అడ్వకేట్లు నరసింహ, విష్ణు, మహేష్ గ్యార నరసింహా లతోపాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## చంపాపేట్ డివిజన్‌లో బీసీ బంద్ కార్యక్రమం విజయవంతం : గోపాల్ ముదిరాజ్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :బీసీ జేఏసీ బంద్ పిలుపు మేరకు ఎల్బీనగర్ నియోజకవర్గం లోని చంపాపేట్ డివిజన్ లో బీసీ బంద్ కార్యక్రమం పార్టీలకు అతీతంగా జరిగింది. బీసీ నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు దుర్గయ్య గౌడ్, సుంకోజు కృష్ణమాచారి, చీర శ్రీనివాస్, గోపాల్ ముదిరాజ్ ,చేగోని మల్లేష్ గౌడ్, రాఘవాచారి ,గ్యా రాల ప్రవీణ్ గౌడ్, గ్యారాల శ్రీకాంత్ గౌడ్, గండికోట శ్రీనాథ్, శ్రీకాంత్, జగదీష్ గౌడ్ ,చందు యాదవ్, టవర్ శ్రీనివాస్ ,కొండ యాదగిరి, రాజేష్ యాదవ్ ,నోముల ,రవీందర్ గౌడ్, లింగాల దశరథ్ గౌడ్, చేగోని శ్రీధర్ గౌడ్, చీర తిరుమలేష్ ,సాయి నికేష్, పసుపులేటి అశోక్ గౌడ్ ,గౌని అనసూయ గౌడ్, లతా గౌడ్ ,జక్కా సందీప్, రఘు గౌడ్ ,పాముల మల్లేష్, భాను ప్రకాష్ రెడ్డి, రామ్ లక్ష్మణ్, వసంత్ , ఆంజనేయులు, చారి పాల్గొన్నారు.

## అనధికార నిర్మాణాన్ని సీజ్ చేసిన పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ సర్కిల్-29 జోనల్ కమీషనర్ మరియు డిప్యూటీ కమీషనర్ ఆదేశాల మేరకు స్పెషల్ టాస్క్ ఫోర్స్ మరియు టౌన్ ప్లానింగ్ విభాగం సంయు క్తంగా వారాసిగూడా, సికిం ద్రాబాద్ పరిధిలోని హౌస్ నం.12-11-236/1 వద్ద జరుగుతున్న అనధికార నిర్మాణాన్ని శనివారం రోజున సీజ్ చేశారు. ఈ చర్యలో ఏసీపీ పావని, సెక్షన్ ఆఫీసర్ నర్సింగ్ రావు మరియు టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు. సర్కిల్-29 పరిధిలోని అన్ని అనధికార నిర్మాణాలపై ఇలాంటి చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

## బీసీ బంద్‌లో పాల్గొన్న కార్పొరేటర్‌లు కంది శైలజ, సామల హేమ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసన సభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ పిలుపు మేరకు వారాసిగూడ చౌరస్తాలోని బీసీ బంద్ కార్యక్రమం నిర్వహించార. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ సీతాఫలమండి కార్పొరేటర్ హేమ సామల తో కలిసి పాల్గొన్నారు. 42% బీసీ రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు మహిళలు పాల్గొన్నారు.



హస్తినాపురం డివిజన్ ఖాద్రి కాలనీ లో శనివారం జరిగిన టీ ఎస్ పి సి డి సి ఎల్ బస్తీ బాట కార్యక్రమంలో ఏ డి శంకర్ , ఏ ఈ రాజు , సిబ్బంది తో కలిసి 3 ఫేజ్ లైన్, కొత్త స్తంభాలు మరియు కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు వంటి ప్రధాన సమస్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ సయ్యద్ పాష, సయ్యద్ అబ్బాస్ , రిజ్వాన్ ,ఖాద్రీ ,జమీర్ , బస్తీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్

# మెగా కాంపిటీషన్స్‌లో సత్తా చాటిన వనస్థలిపురం బచ్‌పన్ విద్యార్థులు

## • విశేష ప్రతిభ కనబర్చిన 25 మంది బచ్‌పన్ విద్యార్థులు • విజేతలకు బహుమతుల ప్రదానం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం హిల్ కాలనీలోని బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో 12వ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ మెగా కాపిటీషన్స్‌లో విజేతలైన విధ్యార్ధులకు బహుమతి ప్రధానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ రీజినల్ డైరెక్టర్ కె. శ్రీకాంత్‌రెడ్డి, బచ్‌పన్ అకడమిక్ హైట్స్ ప్రిన్సిపాల్ ఎస్. కల్పవల్లి లు ముఖ్య అతిధులుగా విచ్చేశారు. ప్రతి సంవత్సరం దేశ రాజధాని అయిన డిల్లీలో ఈ మెగా కాంపిటీషన్స్ నిర్వహిస్తారు. ఈ పోటీలలో దేశంలోని అన్ని అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ విధ్యార్ధినీ, విధ్యార్ధులు వివిధ విభాగాలలో పాల్గొంటారు. ఈనెల 6వ తేదీన డిల్లీలో జరిగిన 12వ మెగా కాంపిటీషన్స్ లో వనస్థలిపురం బ్రాంచ్ నుండి దాదాపు 25 మంది విద్యార్ధినీ, విద్యార్ధులు పాల్గొని తమ విశేష ప్రతిభను కనబరిచి విజేతలయ్యారు. డిల్లీలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పద్మశ్రీ అవార్డు గ్రహీత భపరంగ్ పూనియా విచ్చేశారు. డిల్లీ మెగా ఈవెంట్స్‌లో విజేతలైన వన స్థలిపురం ఎకడమిక్ హైట్స్‌పబ్లిక్ స్కూల్ విధ్యార్ధినీ, విధ్యార్ధులకు శుక్రవారం రోజున డైరెక్టర్ శ్రీ కాంత్‌రెడ్డి మెడల్స్, సర్టిఫికెట్స్ ఇచ్చి అభినందించారు. ముఖ్య అతిధులు మాట్లాడుతూ ఇలాంటి పోటీలు పిల్లల్లో పోటీ తత్వాన్ని పెంచుతాయని, తద్వారా వారు అన్ని రంగాలలో ముందుకు దూసుకువెళతారన్నారు. దీని కోసం తమ విద్యా సంస్థలు పిల్లలను ఎంతగానో ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు ఇలాంటి ప్రోత్సాహకాలను ఇవ్వాలని ఆయన కోరారు. విజేతలైన తమ పిల్లల ఆనందోత్సవాల నడుమ ఈ కార్యక్రమం ఎంతో సందడిగా జరిగిందని పాఠశాల మేనేజ్‌మెంట్ తెలిపారు.

# 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం సాగుతుంది

## బిసి జెఎసి బంద్‌లో కౌలె జగన్నాథం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిసిల న్యాయమైన కోరిక అయిన 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు బడుగు బలహీనవర్గాల పోరాటం ఆగదని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం తెలిపారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం బిసి జెఎసి ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర బంద్‌లో భాగంగా బిసి సంక్షేమ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో నగరంలో జరిగిన బంద్ కార్యక్రమంలో జాజుల శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి పాల్గొన్న జగన్నాదం మాట్లాడుతూ ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో వెనుకబడ్డ బిసిలకు న్యాయం జరిగేంత వరకు బిసిలంతా ఐక్యమత్యంతో పోరాటాలకు సిద్దం కావాలన్నారు. తమ స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం అగ్రవర్ణ పార్టీలు బిసిలను కులాల వారిగా విడగొట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నాయని ఈ విషయాన్ని గమనించి బడుగులు హక్కుల సాధన కోసం ముందుకు సాగాలన్నారు. బంద్ కార్యక్రమంలో విశ్వకర్మ నాయకులు కొంపోజు జంగాచారి, వెంకటాచారి, అఖిల భారత విశ్వకర్మ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండోజు గంగాధర్‌చారి, ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, కోశాధికారి అవంచ మురళీధర్‌చారి, ఉపాధ్యక్షులు కాసోజు శ్రీనివాసచారి, ప్రచార



కార్యదర్శి కొల్లోజు సురేష్‌చారి, మహిళా గౌరవాధ్యక్షురాలు సావిత్రిపట్నాల, ఉపాధ్యక్షురాలు ఇంద్రాల అశ్విని, కార్యదర్శి బోనాల ఇందిర, గౌరవ సలహదారులు కనపర్తి లక్ష్మణాచారి, యూత్ అధ్యక్షులు కౌలె అభిషేక్, లోకనాధం, రఘునాథం, శ్రీకాంత్, రోహిత్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి సి.పి. జోషిని మార్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకుడు నాగులూరి సాయిబాబా



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీకి సంబంధించిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం సందర్భంలో, ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మరియు సికింద్రాబాద్ జిల్లా అధ్యక్ష పదవి నియామక ఇంచార్జ్ సి.పి. జోషి ని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సాయిబాబా నాగులూరి శనివారం రోజున గాంధీభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి కొరకు తన ప్రొఫైల్ ను సమర్పించారు. సి.పి. జోషి సికింద్రాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమవంతు సహకారం అందిస్తామని, పార్టీకి నిబద్ధతతో పనిచేస్తున్న నాయకులకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది. పార్టీని బలపరచడంలో సాయిబాబా నాగులూరి కృషిని సి.పి. జోషి అభినందించారు.

# కాంగ్రెస్, బిజెపి పార్టీలు డ్రామాలాడుతున్నాయి

## • పార్లమెంట్‌లో 42 శాతం బిసి బిల్లు పెట్టాలి • 42 శాతం బిసి రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలి

## • తెలంగాణలో మరో మండల్ ఉద్యమం ప్రారంభం • బిసిజన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅగ్రవర్ణ పార్టీలన్ని బిసిలను మోసం చేస్తు పబ్బం గడుపుతున్నాయని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన బిసి బంద్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీలు డ్రామాలాడతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరో మండల్ ఉద్యమం ప్రారంభం అవుతుందన్నారు. 42 శాతం బిసి రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిసిలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లను కల్పించే వరకు బిసి జన చైతన్య వేదిక, మండల్ ఆశయ సాధన సమితి, బిసి సంఘాల ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా పార్టీ విధ్యార్ధి విభాగం అధ్యక్షుడు అంజియాదవ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

## బిఆర్ఎస్ వనస్థలిపురం అధ్యక్షులు చింతల రవికుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఆర్ధిక, రాజకీయ, సామాజిక రంగాల్లో వెనుకబడ్డ బిసిల జనాభా దామాషా ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్ పేర్కొన్నారు. బిసి జెఎసి పిలుపుమేరకు శనివారం జరిగిన బంద్ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులతో కలిసి చింతల రవికుమార్ పాల్గొన్నారు. బిసిల న్యాయమైన కోర్కె అయిన 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాలు చిత్తశుద్దితో వ్యవహరించి రిజర్వేషన్ల అమలు కోసం ముందుకు సాగాలని డిమాండ్ చేశారు. బంద్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నేలపాటి రామారావు, పాశం అశోక్‌గౌడ్, వేములయ్యగౌడ్, సాయికిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యూసఫ్ గూడ జానకమ్మ తోటలో రాణి క్రేకర్స్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ యూసఫ్ గూడ జానకమ్మ తోటలో క్రేకర్స్ దుకాణాలు ప్రారంభమయ్యాయి. గత ఏడాది కన్నా ఈ ఏడాది అమ్మకాలు ఆశాజనకంగా లేవని రాణి క్రేకర్స్ ప్రతినిధి కే.శివాగ్ని తెలిపారు. ప్రజలకు దీపావళి సందర్భంగా ప్రత్యేక రాయితీ కలిపిస్తున్నామని, మరిన్ని వివరాలకు 9849203391 కి సంప్రదించాలని శివాగ్ని విజ్ఞప్తి చేశారు.

# బిసి బంద్ కార్యక్రమంలో పాల్గొన్న అఖిలపక్షం నాయకులు




కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ వై జంక్షన్ లో అఖిల పక్షం పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్ర రోక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీలు సీపీఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి సభ్యులు ఐలాపురం రాజశేఖర్, సిపిఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. కృష్ణ లు పాల్గొని వారు మాట్లాడుతూ బీసీ లకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని అఖిలపక్షాల పార్టీల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బంద్ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం లో వామపక్ష పార్టీలు పాల్గొన్నమని తెలిపారు. ఈ బందు బిజెపి కేంద్ర ప్రభుత్వం బీసీలపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నందుకు ఈ బంద్ అని రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. బిజెపి దొంగ వైఖరి తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బీసీ వర్గాలు రాజకీయ లో ఉండకుండా బ్రాహ్మణ ఆధిపత్య భావజాలం కలిగిన బిజెపి పార్టీ చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గెలిచిన బిజెపి 8 మంది ఎంపీలు కేంద్రంతో పోరాడి బీసీలకి పార్టీ 42% రిజర్వేషన్ లను ఆర్టికల్ 13(%దీ%) షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. లేనిపక్షంలో దేశంలోని అఖిలపక్ష పార్టీలు అన్నిటిని బీసీ సంఘాలను, సామాజిక సంఘాలను ఐక్యం చేసి బిజెపి కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం శంకర్, బాలనగర్ మండల కమిటీ సభ్యులు రాలు ఏ. విజయ, ధర్మారావు, రాము, కృష్ణ నాయక్, శ్రీధర్, సిపిఐ పార్టీ నాయకులు మనోచారి, నర్సింహా, రాములు, ఉమా రాణి, చంద్రమ్మ, పాండు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల సాధనకై ఉగ్ర నిరసన ర్యాలీ

## ఏ బీసీ జేఏసీ బంద్‌కు మద్దతుగా ఏం.అర్.పి.ఎస్ ఆధ్వర్యంలో ప్రదర్శన




సోమాజిగూడ/మేజర్ న్యూస్:స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీసీ జేఏసీ తెలంగాణ రాష్ట్ర బంద్ కు మద్దతుగా మాదిగ రిజర్వేషన్స్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనమైన నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ బషీర్బాగ్‌లోని జగజ్జీవన్ రామ్ విగ్రహం నుండి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శనగా సాగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏం.అర్.పి.ఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరై, డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..."42 శాతం బీసీ రిజర్వేషన్ల డిమాండ్‌లో ఎం.అర్.పి.ఎస్ ప్రత్యక్ష భాగస్వామిగా పోరాటాన్ని కొనసాగిస్తుంది. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం చొరవ చూపాలి" అని పేర్కొన్నారు.అలాగే, రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్లకు మద్దతు తెలుపుతున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా అఖిలపక్ష నాయకులతో కలిసి ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, షెడ్యూల్ తొమ్మిదిని సవరించి 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా చర్యలు తీసుకోవాలి అని విజ్ఞప్తి చేశారు."తమిళనాడులో 60 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నప్పుడు, తెలంగాణలో కూడా షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చడం ద్వారా న్యాయం జరగాలి" అని ఆయన స్పష్టం చేశారు.మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ల సాధన కోసం భవిష్యత్తులో బీసీ జేఏసీ చేపట్టే ప్రత్యక్ష ఉద్యమాల్లో ఎం.అర్.పి.ఎస్ పూర్తి స్థాయి భాగస్వామ్యం వహిస్తుందని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఏం.ఎస్.పి రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకట్ స్వామి మాదిగ, టి.వి. నరసింహా రావు మాదిగ, అందె రాంబాబు (%ఎన్నూ%), ఇటిక శ్రీకిషన్, కొండ్రాపల్లి శివ, యడవల్లి యాదయ్య, గజ్జల రాజశేఖర్, రెడ్డపాక రవి, వేముల నర్సింగ్, బొల్లి గిద్ద కుమార్, బహదూర్‌పూర్ నర్సింగ్, ముక్కెర రమేష్, మిరియల నవీన్, పల్లే నర్సింగ్, ప్రేమ్, చిన్న, ఎల్లయ్య తదితర ఎం.అర్పి.ఎస్. మరియు ఎం.ఎస్.పి నాయకులు పాల్గొన్నారు.

# బాణాసంచా దుకాణాలకు, వెలిగించేవారికి సూచనలు

**- బాణసంచా వెలిగించేటప్పుడు జాగ్రత్తలు అవసరం -లైసెన్స్ ఉన్న దుకాణం నుంచే బాణాసంచా కొనుగోలు చెయ్యాలి - ఫైర్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ పి.రమేష్ గౌడ్**

జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : దీపావళి పండుగ సందర్భంగా అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ డిపార్ట్మెంట్ ప్రత్యేక సూచనలు జారీ చేసింది. లైసెన్స్ ఉన్న దుకాణం నుంచే బాణాసంచా కొనుగోలు చెయ్యాలని జుబ్లీహిల్స్ ఫైర్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ పి.రమేష్ గౌడ్ సూచించారు. ఈ సందర్భంగా దీపావళి పురస్కరించుకుని శనివారం సూర్య ప్రతినిధి తో మాట్లాడారు ఈ సందర్భంగా పలు సూచనలు తెలియజేసారు. బాణసంచా ఉండే బాక్స్ ను ఎప్పుడు మూసి ఉంచాలని, నిప్పు మండే స్వభావం కలిగిన బాణసంచాను దూరంగా ఉంచాలని, పసిపిల్లలు ను దూరంగా ఉంచాలని సూచించారు. ప్రమాదాలు నివారణకు బహిరంగ ప్రదేశాల్లో బాణాసంచా కాల్చాలని, తద్వారా ప్రమాదనివారణ కి అవకాశం ఉంటుందన్నారు. పేలకుండా మధ్యలో ఆగిపోయే టపాసులు ని తిరిగి వెలిగించకూడదని, పైకి వెలగకపోయినా లోపల మండి ఉంటే ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందన్నారు. బాణాసంచా కాల్చేటప్పుడు ప్రమాదం జరగకుండా ముందుగా బకెట్స్ నుంచి నీరు ఉంచుకోవాలని, కుటుంబ సభ్యులందరూ ఇంట్లో టపాసులు కాల్చరాదని, బహిరంగ ప్రదేశాల్లో కాల్చేటపుడు కాటన్ దుస్తులు ధరిస్తే



మందిదన్నారు. కరెంట్ వైర్లు కి, ఎండు గడ్డి ఉన్న వంటి ప్రాంతాల్లో టపాసులు వెలిగించరాదన్నారు. రహదారులపై, సమూహాలు ఉన్న ప్రాంతాల్లో బాణసంచా కాల్చరాదని, పిల్లలు టపాసులు కాల్చేటపుడు పెద్దవాళ్ళు దగ్గరే ఉండాలని, టపాసులు జేబులో ఉంచుకొని ధూమపానం చేస్తే ఇటీవల అమెరికా జరిగినట్టుగానే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయనీ తెలియజేశారు. ప్రజలందరూ పండుగను సంతోషం తో చేసుకోవాలని విజ్ఞప్తి చెడారు. బనసంచా కాల్చేటపుడు ఎటువంటి ఫైర్ సంభంచిన, ప్రమాదాలు జరిగినా వెంటనే 101 కో ఫోన్ చెయ్యాలని ఫైర్ స్టేషన్ ఎస్హెచ్ఓ పి.రమేష్ గౌడ్ తెలియజేశారు.

## కేఎల్ విశ్వవిద్యాలయ విద్యార్థుల అంతరిక్ష విజయగాథ మూడు ఉపగ్రహాల విజయవంతమైన ప్రయోగంతో చారిత్రాత్మక ఘనత



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కేఎల్ విశ్వవిద్యాలయ విద్యార్థులు అంతరిక్ష సాంకేతిక రంగంలో మరో చారిత్రాత్మక ఘనత సాధించారు. విద్యార్థుల బృందం రూపకల్పన చేసిన మూడు చిన్న ఉపగ్రహాలను కేఎల్ఎస్ఏటీ–2, క్యాన్‌సాట్, కేఎల్‌జేఏసీ విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రయోగించడం ద్వారా ఈ విశ్వవిద్యాలయం జాతీయస్థాయిలోనే కాక ప్రపంచవ్యాప్తంగా గౌరవాన్ని సంపాదించింది. ఈ ప్రయోగం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) సహకారంతో పూర్తయిందని అధికారులు తెలిపారు. కేఎల్ విశ్వవిద్యాలయం విద్యార్థులు రూపొందించిన ఈ ఉపగ్రహాలు పర్యావరణ పర్యవేక్షణ, వాతావరణ విశ్లేషణ, భూమి ఉపరితల ఉష్ణోగ్రతలు మరియు కాలుష్య స్థాయిలను అంచనా వేసే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ముఖ్యంగా కేఎల్‌జేఏసీ ఉపగ్రహం స్మార్ట్ సెన్సర్ టెక్నాలజీతో తయారై, వాయు కాలుష్యం మరియు తేమ స్థాయిల రియల్ టైప్ గా సేకరించి భూమికి పంపే సామర్థ్యాన్ని కలిగి ఉందని ప్రాజెక్టు డైరెక్టర్ తెలిపారు. క్యాన్‌సాట్ ఉపగ్రహం కేవలం సోడా క్యాన్ పరిమాణంలో ఉండి, తక్కువ వ్యయంతో ప్రయోగించగలగడం దీని ప్రత్యేకత. ఈ ఉపగ్రహం అంతరిక్ష విద్యార్థులకు పరిశోధన అవకాశాలను విస్తరించడంలో పెద్ద పాత్ర పోషిస్తుందని నిపుణులు అభిప్రాయపడ్డారు. మరోవైపు, కేఎల్ఎస్ఏటీ–2 ఉపగ్రహం భూగర్భ జలాల స్థాయిని గుర్తించే సెన్సార్ టెక్నాలజీతో ప్రత్యేక గుర్తింపు పొందింది. కేఎల్ విశ్వవిద్యాలయ చాన్సలర్ కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ, "మన విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీ పడగల సామర్థ్యాన్ని నిరూపించారు. ఇలాంటి ప్రాజెక్టులు యువతలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుతాయి" అని అన్నారు. ఈ విజయాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, ఇస్రో శాస్త్రవేత్తలు, విద్యా నిపుణులు ప్రశంసించారు.ఈ ఉపగ్రహాల విజయవంతమైన ప్రయోగంతో కేఎల్ విశ్వవిద్యాలయం దేశంలోనే మొదటి ప్రైవేట్ విద్యాసంస్థగా మూడు విద్యార్థి ఉపగ్రహాలను ఒకే దశలో అంతరిక్షంలో ప్రవేశపెట్టిన ఘనతను సొంతం చేసుకుంది.

## బీసీలకు 42% రిజర్వేషన్ సాధన కోసం ఆందోళన తీవ్రం

**ఖైరతాబాద్‌లో బీసీ నాయకులు రిజర్వేషన్ అడ్డుకునేందుకు కోర్ట్‌లో కేసు వేసిన వ్యక్తి దిష్టి బొమ్మ దహనం చేసిన నాయకులు**




సోమాజిగూడ/మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన తీర్మానాన్ని గవర్నర్‌కు పంపినప్పటికీ, ఆ తీర్మానం ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉందని బీసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ ఆలస్యం చేస్తుండగా, కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ బిల్లును ఆమోదించి 9వ షెడ్యూల్‌లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు.విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో బీసీలు తీవ్రంగా వెనుకబడ్డారని ఆవేదన వ్యక్తం చేసిన నాయకులు, రిజర్వేషన్ అమలులో జాప్యం అంగీకారయోగ్యం కాదని హెచ్చరించారు.బంద్‌లో భాగంగా ఈ రోజు ఖైరతాబాద్‌లో బీసీ నాయకులు బీసీ బరిజర్వేషన్స్ ను అడ్డుకునేందుకు కోర్టు లో పిటిషన్ వేసిన మాధవరెడ్డి బొమ్మను దహనం చేశారు. "మా హక్కులను సాధించుకోవడమే మా లక్ష్యం. అగ్రకులాల ఆధిపత్యానికి తావు ఇవ్వం" అని బీసీ నాయకులు ప్రకటించారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమం మరింత ఉధృతమవుతుందని బీసీ నేతలు గోవింద్ రాజ్, రాజశేఖర్, బీసీ యువజన నాయకుడు నిశాంత్ ముదిరాజ్ హెచ్చరించారు.బీసీల రిజర్వేషన్ కోసం సమగ్ర చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

## నజాఫ్ పవిత్ర యాత్రకు నేరుగా స్పైస్‌జెట్ ప్రత్యేక విమాన సర్వీసులు ప్రారంభం

SpiceJet
Red. Hot. Spicy.

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతీయ యాత్రికుల ఆధ్యాత్మిక ప్రయాణానికి కొత్త దారి తీస్తూ స్పైస్‌జెట్ విమానయాన సంస్థ ఒక విశేష నిర్ణయం తీసుకుంది. ముంబై, అహ్మదాబాద్‌ల నుండి ఇరాక్‌లోని పవిత్ర నగరం నజాఫ్‌కు నేరుగా విమాన సర్వీసులను ప్రారంభించింది. ఈ ప్రారంభంతో నజాఫ్‌కు నేరుగా సర్వీసులు అందించే ఏకైక భారతీయ ఎయిర్‌లైన్‌గా స్పైస్‌జెట్ నిలిచింది. ముంబై నజాఫ్ సర్వీసులు అక్టోబర్ 18 నుంచి ప్రారంభమవగా, అహ్మదాబాద్ నజాఫ్ సర్వీసులు అక్టోబర్ 19 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇప్పటి వరకు యాత్రికులు నజాఫ్ చేరడానికి అనేక కనెక్టింగ్ ఫ్లైట్లు ఎక్కాల్సి వచ్చేది. ఇప్పుడు ఈ ప్రత్యేక సర్వీసులతో భక్తి యాత్ర మరింత వేగంగా, సౌకర్యవంతంగా మారనుంది. ప్రపంచవ్యాప్తంగా ముస్లింలకు అత్యంత పవిత్రమైన నజాఫ్‌లో ఇమామ్ అలీ దర్గాతో పాటు వాది ఉస్ సలామ్ సమాధి స్థలం, చారిత్రాత్మక కూఫా మసీదు, ప్రసిద్ధ నజాఫ్ సేమినరీ వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలు ఉన్నాయి. అలాగే సమీపంలోని కర్బలా, కూఫా నగరాలు యాత్రికులకు మరింత భక్తి ప్రేరణను అందిస్తాయి. స్పైస్‌జెట్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ డెబోజో మహర్షి మాట్లాడుతూ, "లక్షలాది భారతీయ భక్తుల కోసం నజాఫ్ యాత్ర జీవితం లోకే ఒక పవిత్ర అనుభవం. ఈ నగరానికి నేరుగా సర్వీసులు అందించే ఏకైక భారతీయ ఎయిర్‌లైన్‌గా ఉండడం మా గర్వకారణం. ఇది కేవలం ఒక ప్రయాణం కాదు ఒక భక్తి యాత్రను గౌరవించే ఆధ్యాత్మిక ప్రయత్నం," అని పేర్కొన్నారు. ఈ సర్వీసులు ప్రాథమికంగా ప్రత్యేక విమానాలుగా ప్రారంభమవుతున్నా, భవిష్యత్తులో వీటిని సాధారణ షెడ్యూల్ సర్వీసులుగా మార్చే అవకాశం ఉందని సంస్థ వెల్లడించింది. రాబోయే నెలల్లో స్పైస్‌జెట్ కొత్త రూట్లు ప్రారంభించి, దేశీయ అంతర్జాతీయ సేవలను విస్తరించనుంది. డిసెంబర్ 2025 నాటికి కార్యకలాపాల్లో ఉన్న విమానాల సంఖ్యను రెట్టింపు చేయాలనే లక్ష్యంతో సంస్థ ముందుకు సాగుతోంది.

# బీసీ బంద్ విజయవంతం!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : బీసీ సంఘాల పిలుపుమేరకు టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ భవన్ నుండి ర్యాలీగా బయలుదేరి ఆర్టీసీ క్రాస్ రోడ్డు వరకు వచ్చిన బీసీ ఎమ్మెల్యేలు ఆర్టీసీ క్రాస్ రోడ్ లో రాస్తారోకో నిర్వహించి రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని పలువురు ఎమ్మెల్యేలు ప్రసంగించారు ఈ కార్యక్రమంలో సనత్ నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్, ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్, రాజ్యసభ సభ్యులు వాద్దిరాజు రవిచంద్ర, మాజీ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్, చింత ప్రభాకర్ ఎమ్మెల్యే, పలువురు మాజీ చైర్మన్ లు యువ నాయకుడు ముఠా జయసింహ, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు బీసీ నాయకులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ సక్సెస్ : కార్పొరేటర్ ధర్పల్లి




కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్తో జరిగిన బిసి బంద్ లో భాగంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యశ్కీ గౌడ్ లు ఇచ్చిన పిలుపుమేరకు లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్‌బీ నగర్ ప్రాంతంలో వ్యాపార వేత్తలు, షాపు దారులు అందరూ బంద్‌కు పూర్తి మద్దతు ఇచ్చి విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో పుల్సం శ్రీధర్ గౌడ్, టెంపుల్ చైర్మన్ మహేష్ గౌడ్, కందికంటి శ్రీధర్ గౌడ్, యశ్వంత్ రాజ్, సుధీర్ రెడ్డి, యాదన్న, జనార్ధన్, రోహిత్ రెడ్డి, శ్రీనాథ్ రావు, ఉపేందర్ గౌడ్, శివ, రమేష్, ప్రవీణ్ రెడ్డి, వాసుఇతరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎడ్యుకేషనల్ టూర్స్ చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః విద్యార్థులకు తరచుగా ఏడ్యుకేషనల్ టూర్స్ చేపట్టి,విద్యార్థులను మరింత ప్రోత్సహించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సంబంధిత అధికారులను సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్నందు వివిధ పాఠశాలల బాల,బాలికలు కలెక్టరేట్లోని పలు విభాగాలను సందర్శించి, జిల్లా కలెక్టర్తో ప్రత్యేకంగా ముఖాముఖిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన విద్య బోధనతోనే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని, విద్య ఒక విలువైన సందపఅని,విద్యార్థుల్లో అనుభవ పూర్వక అభ్యాసం ఒక పరివర్తనాత్మక విధానాన్ని సూచిస్తుందన్నారు. ఏడ్యుకేషనల్ టూర్లో భాగంగా, హైదరాబాద్ జిల్లా పరిధిలోని ఐదు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు,ఉపాధ్యాయులు జిల్లా కలెక్టరేట్ను సందర్శించారు. ఈ పర్యటనద్వారా జిల్లా యంత్రాంగం పరిపాలన ఏలా పనిచేస్తుందో,కలెక్టరేట్ పాత్ర ఎంటో ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం విద్యార్థులకు కలుగుతుందన్నారు. ఈ పర్యటనలో పాల్గొన్న పాఠశాలలు, జి.జి.హెచ్.ఎస్.హుస్సేనీఆలం, జి.బి.హెచ్.ఎస్.,తిరుమలగిరి, జి.బిహెచ్.ఎస్. సుల్తాన్బజార్, జి.బి.హెచ్.ఎస్. జమిస్తాపూర్, జి.ఎం.హెచ్.ఎస్. ఆలియాతోకల్పి మొత్తం 10 మంది విద్యార్థులు,5మంది ఉపాధ్యాయులు, ఈ విద్యా పర్యటనలో పాల్గొన్నారు. కొత్త విద్యా విధానాన్ని సులభతరం చేయడానికి ఇప్పటికే ఉపాధ్యాయులకు మెరుగైన శిక్షణ అందించడం జరిగిందన్నారు. విద్యార్థులకు సైన్స్ ప్రయోగాలు ,పర్యావరణ పరిరక్షణ,క్షేత్ర సందర్శనలు,నైపుణ్యాల్లో విద్యార్థులు తరచుగా పాల్గొనేలా కార్యక్రమాలు చేపట్టడంవల్ల ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టులు వంటి కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. పర్యటన సందర్భంగా విద్యార్థులు జిల్లా కలెక్టర్నుకల్సి ఆమెతో ఆత్మీయంగా మాట్లాడారు. జిల్లా కలెక్టర్కూడా విద్యార్థుల ఆసక్తి,ఉత్సాహనిన అభినందించారు. జిల్లా పరిపాలనలోని ఆనేక విభాగాలు ప్రజా సేవల అమలులో ఏలా పనిచేస్తాయో వివరించారు. స్నేహపూర్వకంగా జరిగిన ముఖాముఖి సంభాషణలో,కలెక్టర్ విద్యార్థుల అవగాహనను అంచనా వేసి,వారి అభిప్రాయాలు, సూచనలను వినిపించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. వెంకటాచారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో బంద్ విజయవంతం

● బీసీ జేఏసీ బంద్ కు...కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, టీడీపీ, సీపీఐ మద్దతు ● బీసీ బిల్ ఆమోదించాల్సిందే : మైనంపల్లి హన్మంతరావు ● బీసీ బిల్ ఆమోదించే వరకూ పోరాటం ● మర్రి రాజశేఖర్ రెడ్డి







మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం శనివారం బీసీ జేఏసీ ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త బంద్ పిలుపు మేరకు మల్కాజిగిరిలో బంద్ ప్రశాంతంగా, విజయవంతంగా జరిగింది. బీసీ సంఘాల నాయకులతో పాటు కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇన్ ఛార్జ్, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి లతో పాటం కార్పొరేటర్ లు , మాజీ కార్పొరేటర్ లు, కాంగ్రెస్, , బీజేపీ, బిఆర్ఎస్, సీపీఐ, టీడీపీ, జనసేన పార్టీల నాయకులు ఈ బంద్ లో పాల్గొని తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. పలు కూడళ్ళ వద్ద బీసీ సంఘాల నాయ కులతో కలిసి జ్యోతిరావు పూలే విగ్రహాన పూలమాల వేశారు. బంద్ కు మద్దుతుగా ప్లకార్డులు చేతబూని 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని నినాదాలు చేశారు. బీజేపీ ఆధ్వర్యంలో నగరంలో నిర్వహించిన కార్యక్ర మానికి మల్కాజిగిరికి చెందిన ఆ పార్టీ నాయకులు, కార్పోరేటర్ లు తరలి వెళ్ళా రు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తో కలిసి బీజేపీ నాయకులు ధర్నాలో పాల్గొన్నా రు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాలలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు కామల్ల ఐలయ్య, వగ్గు చంద్ర శేఖర్, కరణం గోపి, కాసర్ల నాగరాజు, రమేష్ గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు వీకే మహేష్ ముదిరాజ్, మల్కాజిగిరి, మౌలాలి, గౌతంనగర్ కార్పొరేట ర్లు శ్రవణ్, గున్నాల సునీత శేఖర్ యాదవ్, మేకల సునీత రాముయాదవ్, కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, గౌతంనగర్ అధ్యక్షుడు ప్రవీణ్, సీనియర్ నాయకులు ఎస్ ఆర్ ప్రసాద్, చంద్రశేఖర్, నోరి సత్య మూర్తి, పిట్టల శ్రీనివాస్, పిట్టల నాగరాజు, బీజేపీ సీనియర్ నాయకులు రాంబాబు, ప్రియతం రామకృష్ణ, ఆర్ కె శ్రీనివాస్, శ్రీనివాస్ ముదిరాజ్, బాలచందర్ గౌడ్, జై శ్రీ రాం కిరణ్, బీఆర్ఎస్ నాయకులు, మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్, భాగ్యానంద్ రావు, జేపీసీ వెంకన్న, అమీనుద్దీన్, వంశీ ముదిరాజ్, గుత్తి చందూ, జోగు శ్రీనివాస్, గౌలీకర్ శైలేంధర్, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, గౌలీకర్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.







# బంద్ సక్సెస్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ ముందంజ

## చైర్మన్ రాపోలు జ్ఞానేశ్వర్

హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన బంద్ సక్సెస్ లో మాజీమంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ ముందంజలో ఉంది. చైర్మన్ రాపోలు జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం లో జరిగిన బంద్ లో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 42% బీసీలకు రిజర్వేషన్లు (కామారెడ్డి డిక్లరేషన్) హైకోర్టు 50% మించరాదని చెబుతూ 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లపై స్టే విధిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై బీసీలు అందరూ జేఏసీగా ఏర్పడి బీసీల హక్కులను, 42 శాతం రిజర్వేషన్లుసాధించుకునేందుకు గాను అక్టోబర్ 18, 2025 తెలంగాణ బంద్ కు బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు కొండా లక్ష్మణ్ బాపూజీ గ్లోబల్ ఫెడరేషన్ మద్దతుగా శనివారం బొటానికల్ గార్డెన్ కొండాపూర్, లింగంపల్లి బస్ డిపో వద్ద బంద్ కార్యక్రమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ చైర్మన్ రాపోలు జ్ఞానేశ్వర్, జాక్ నాయకులు సగర రాష్ట్ర సంఘం అధ్యక్షులు శేఖర్, మాజీ కార్పొరేటర్ టిఆర్ఎస్ నాయకులు కొమిరెశెట్టి సాయిబాబా, బిజెపి శేరిలింగంపల్లి నాయకులు రవి కుమార్ పాల్గొని బంధు కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ బీసీలందరం ఏకతాటిగా ఉద్యమాలను నిర్మిస్తూ 42 శాతం రిజర్వేషన్లు సాధించేంతవరకు పోరాటాలను కొనసాగించాలని ఇంకా వివిధ రూపాలలో ఉద్యమాన్ని ఉధృతం చేయాలని విద్యా ఉద్యోగ రాజకీయాలలో 42 శాతం సాధించేంతవరకు అన్ని బీసీ సంఘాలు ప్రజాసంఘాలు ఉద్యమ సంఘాలు మహిళా సంఘాలు విద్యార్థి, ఉద్యోగ ఉపాధ్యాయ సమస్త సంఘాలు పాల్గొని ఈ రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే అఖిలపక్షాన్ని సమావేశ పరుస్తూ అందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి కేంద్ర కేంద్ర ప్రభుత్వం దగ్గర రానున్న శీతాకాల సమావేశాలలో ఏర్పాటు చేసే రక్షణ పొందే విధంగా బిజెపి నాయకులను పార్టీల ఎంపీలను ఎమ్మెల్యేలను విజ్ఞప్తి చేస్తూ నిలదీస్తూ రానున్న శీతాకాల సమావేశాల్లో ఎట్టి పరిస్థితుల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకుగాను ఏకతాటి పైకొచ్చి సాధించేంతవరకు విశ్రమించబోమని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కొరకు ఎలాగైతే ఉద్యమించామో బీసీలందరూ కూడా రాష్ట్రంలో ఉన్న రెండున్నర కోట్ల బీసీ సమాజం యావత్ సమాజం ఈ ఉద్యమంలో పాల్గొని సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేస్తూనే కార్యక్రమాల రూపకల్పన చేస గ్రామస్థాయి వరకు ఉద్యమాన్ని నిర్మించాలని రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని, కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసేలా కార్యక్రమాలు చేస్తూ 9 షెడ్యూల్లో పెట్టే విధంగా మన కార్యక్రమాలు పట్టాలని అందరము ఏకతాటిపైకి వచ్చి తెలంగాణ ఉద్యమం ఎలాగైతే సాధించుకున్నామో అలాగే సామాజిక న్యాయం, బీసీలకు అధికారం, బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయలలో 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకుగాను అందరము కృషి చేయాలని కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయమైన సామాజిక న్యాయం, సాధికారత సాధించేవరకు కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ పోరాటాలు చేస్తుందని చైర్మన్ రాపూల్ జ్ఞానేశ్వర్ గారు మాట్లాడారు..



ఈరోజు బందు కార్యక్రమంలో సగర సంగం నాయకులు, యాదవ సంఘం నాయకులు, నూరు కాపు ముదిరాజ్,పద్మశాలి నాయకులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ హెచ్ సి యు విద్యార్థి నాయకులు ఏఐఓ బీసీ ఎస్ఏ కిరణ్ కుమార్, మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొని ఈ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.. తదుపరి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వద్ద బంధు పాటిస్తూ ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో బందు కార్యక్రమాన్ని నిర్వహించడమైనది ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ కేఎల్ బి జి ఎఫ్ చైర్మన్ రాపోలు జ్ఞానేశ్వర్, హైకోర్టు సీనియర్ న్యాయవాది శేషగిరిరావు యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఓయూలో బంద్ సక్సెస్



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆర్ట్స్ కళాశాల ముందు నుండి ఎన్సిసి వరకు నిరసన ర్యాలీ నిర్వహించడం ఆ తర్వాత తర్నాక వరకు వెల్లి నిరసన తెలుపడం జరిగింది చట్ట సభల్లో బీసీ లకు రిజర్వేషన్ లు కల్పించాలి జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్ లు ఇవ్వాలి కేంద్ర ప్రభుత్వం బీసీ ల రిజర్వేషన్ లను రాజ్యాంగం ప్రకారం నైన్త్ షెడ్యూల్ లో చేర్చి బీసీ లకి న్యాయం చేయాలి లేకపోతే రాబోయే రోజులలో బీసీ ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరించడం జరిగింది. బీసీ రిజర్వేషన్ లు సాధించే వరకు ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రం గా బీసీ ఉద్యమం కొనసాగుతుందని అన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కాశిం, ప్రొఫెసర్ లు కొండ నగేశ్వర్ రావ్, ప్రొఫెసర్ రామయ్య శపర్డ్, పరం దాములు తదితర ప్యాకల్టీ, అధ్యాపకులు మద్దత్తు తెలుపుడం జరిగింది. ఉస్మానియా యూనివర్సిటీ బీసీ జేఏస నాయకులు వట్టి కూటి రామారావు గౌడ్,డా:నిజ్జన రమేష్ ముదిరాజ్,డా:సాంబశివ గౌడ్, లోకేష్ యాదవ్, చరణ్ యాదవ్, చెన్నయ్య ముదిరాజ్, బొమ్మ హన్మంత రావ్, రాస వెంకట్ ముదిరాజ్, జంపాల రాజేష్, అల్లుడు జగన్ ముదిరాజ్, మద్దెల సంతోష్, సలీం పాషా, రెడ్డి శ్రీనివాస్, వీరమల్ల రామ్ నరసింహ గౌడ్ , శివరాత్రి ప్రశాంత్, బాలకృష్ణ నేత, టీ కే శివ ప్రసాద్, నక్క శ్రీశైలం యాదవ్, హరీష్ గౌడ్ ,బొల్లెపల్లి స్వామి గౌడ్, బైరు నాగరాజు గౌడ్, మాసం పల్లి అరుణ్ కుమార్, జక్కుల మధు యాదవ్, నోముల శేషు యాదవ్, గౌడ్ ,కొమ్మనబోయిన సైదులు యాదవ్ జటంగి సురేష్ యాదవ్, నిరంజన్ యాదవ్, ఎల్చర్ల దాత్త్రాద్రి, పూసల రమేష్, ఎన్.ఎం శ్రీకాంత్ యాదవ్, జూలూరి మహేష్ గౌడ్, బొల్లు నాగరాజు యాదవ్, జంగయ్య యాదవ్, రాజు నేత, భారీ అశోక్ ,పల్లపు చందు ,కాంపాటి వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బంద్ విజయం బీసీల ఐక్యతను చాటింది



- బంద్‌లో పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు
- బంద్‌కు లభించిన అన్ని పార్టీల మద్దతు
- 136 కుల సంఘాలు, ఉద్యోగ, లాయర్ సంఘాలు పాల్గొన్నాయి
- బంద్ సీల గౌరవాన్ని పెంచింది
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగిరావాలి
- పోలీసులు, మీడియా సహకారం మరువలేనిది
- బంద్‌తో జీవోకి బలం చేకూరింది
- ఉద్యమాన్ని ముందుకు సాగిస్తాం
- చరిత్రలో నిలిచిపోయే బందును నిర్వహించాం
- మరో మూడు రోజుల్లో తమ కార్యాచరణ ప్రకటిస్తాం
- బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీల 42 శాతం రిజర్వేషన్ల కోసం తెలంగాణలోని సబ్బండ వర్గాలు సహకరించాయని, బంధు విజయానికి పునాదులుగా నిలిచిన అందరికీ బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య ధన్యవాదాలు తెలిపారు. శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బీసీ జేఏసీ కో చైర్మన్లు విజిఆర్ నారగోని, దాసు సురేష్, కోఆర్డినేటర్ గుజ్జ కృష్ణ లతో కలిసి ఆర్ కృష్ణయ్య బందు ముగింపు సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఈ పోరాటం చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు ముందుకు సాగుతూనే ఉండాలని కోరారు. ఈ బందుతో బీసీల ఆత్మగౌరవం పెరిగిందని అన్నారు. బీసీలు తమ వాటా కోసం బలమైన ఉద్యమం చేశారని కొని ఆడారు. అన్ని రాజకీయ పార్టీలు, 136 కుల సంఘాలు, ఉద్యోగ, లాయర్ సంఘాలు మద్దతుగా పాల్గొనడం బందు విజయానికి మూల కారణంగా నిలిచిందని అన్నారు. ఎటువంటి అలజడు లేకుండా బందు ప్రశాంతంగా జరగడం శుభపరిణామం అన్నారు. కాలేజీలు, పాఠశాలలు, షాపులు, వ్యాపారులు, ఆటో డ్రైవర్లు, బస్సులు, యూనివర్సిటీలు స్వచ్ఛందంగా బందు చేసి ఉద్యమానికి అండగా నిలిచారని తెలిపారు. నగరంలోనే కాకుండా జిల్లాలు, గ్రామాల్లో సైతం బందు బ్రహ్మాండంగా జరిగిందని అన్నారు. రోడ్లపై కిలోమీటర్ల కొద్దీ వాహనాలు నిలిచిపోవడం బీసీ నాయకుల ఆకాంక్షలకు నిలువుటద్దమని గుర్తు చేశారు. ఈ బందు జీవో నెంబర్ 9 కు బలాన్ని చేకూర్చిందని చెప్పారు. సామాజిక న్యాయం, ఆర్థిక బలానికి ఈ బంధు పునాదులు వేస్తుందని చెప్పారు. మరో మూడు రోజుల్లో అందరినీ కలుపుకొని భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని అన్నారు. బీసీ జేఏసీ లో భాగంగా కుల సంఘాల అధ్యక్షులను కన్వీనర్లుగా నియమించేందుకు కార్యచరణ రచిస్తామన్నారు. పోలీస్, మీడియా సహకారం ఈ బందులో మరువలేనిదని చెప్పారు. ఈ బంద్ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. అనంతరం బి జి ఆర్ నారగోని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో నిశ్శబ్దాన్ని చూసామని బంధుతో బీసీల్లో చైతన్యం పెరిగింది అన్నారు. ఆరు రోజులుగా బంధు విజయానికి శ్రమించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. దాసు సురేష్ మాట్లాడుతూ.. దేశంలో బీసీల తలరాతలు మారేందుకు ఈ బందు అంకురార్పణగా నిలుస్తుంది అన్నారు. ఇది రాష్ట్రంలో సంచలనం మార్పుకు వేదికగా నిలుస్తుందని తెలిపారు. అనంతరం వివిధ బీసీ సంఘాల నేతలు ఐక్యంగా బంధు విజయం కోసం విరామం ఎరగని పోరాటం చేసిన ఆర్ కృష్ణయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సీనియర్ నాయకులు నీల వెంకటేశం, గవ్వల భరత్, అల్లంపల్లి రామకోటి, అనంతుల రామ్మూర్తి గౌడ్, బడే సాహెబ్, వీరేందర్ గౌడ్, రాజునేత ,మోడీ రాందేవ్, రాజేందర్, లలిత, లక్ష్మీ ,సంధ్య తదితరులు పాల్గొన్నారు

# సాహితీ జిగీష 3వ వార్షికోత్సవం!!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : సాహితీ జిగీష -సంస్థ 3వ వార్షికోత్సవం కేవీరమణాచారి క్యాంపు ఆఫీసులో (మాసబ్‌ట్యాంక్) శనివారం సాయంత్రం 5గం.లకు నిర్వహించారు..డా.కేవీ రమణాచారి ఆధ్యాత్మిక ప్రసంగం చేసారు. ఇదో విశేషమైన ప్రత్యేక ఆకర్షణ అని చెప్పవచ్చు. డా.కేవీరమణాచారి, లత దంపతులతో పాటు, సీహెచ్ శివచంద్ర-శ్రీదేవి, పి.సాయిరెడ్డి-సురేఖ దంపతులను సంస్థ ఆత్మీయంగా సత్కరించింది.డా.ఓలేటి పార్వతీశం, ఆచార్య టి.గౌరీశంకర్, ఆచార్య ఫణీంద్ర అతిథులుగా పాల్గొన్నారు. గురువు- అంశంపై కవయిత్రీ సమ్మేళనం జరిగింది. డా.పీవీ శశి కవిసమ్మేళనాన్ని సమన్వయం చేసారు.. కే.లలితాపరమేశ్వరి, ధూళిపాళ అరుణ, పొత్తూరి జయలక్ష్మి, మరుమాముల అపర్ణ, శిష్ట్లా మాధవి, డి.రమణమ్మ, పి.జ్యోతి, ఎం.అలివేణి, మండపాక అరుణ కుమారి -కవితాగానం చేసారు. సాహితీజిగీష వ్యవస్థాపకులు డా.పులిగడ్డ విజయలక్ష్మి, బి.రామచంద్రరావు అధ్యక్షులు, రఘుశ్రీ ఉపాధ్యక్షులుకార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

## కాంట్రాక్ట్ నర్సింగ్ సిబ్బంది జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : టిమ్స్ ఆస్పత్రి ద్వారా కరోనా సమయంలో నియమితులైనటువంటి కాంట్రాక్ట్ నర్సింగ్ సిబ్బందికి ఏప్రిల్ నెల నుండి దాదాపు 7 నెలలుగా జీతాలు రావటం లేదని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి యూసుఫ్, ఎం నరసింహాలు తెలియజేశారు. శనివారం కోటి లోని డిఎంఈ కార్యాలయం ముందు టీమ్స్ ద్వారా నియమితులై డిఎంఈ పరిధిలో వివిధ ఆస్పత్రుల్లో పనిచేయుచున్న కాంట్రాక్ట్ నర్సింగ్ సిబ్బంది ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నర్సింగ్ సిబ్బందికి 7 నెలలుగా జీతాలు లేకపోవడం వలన వారి కుటుంబాలు వీధిన పడే పరిస్థితికి వచ్చిందని అన్నారు. నర్సింగ్ సిబ్బంది జీతాలు చెల్లించాలని అధికారుల చుట్టూ ఎన్నిసార్లు ప్రదక్షిణాలు చేసిన వారికి కనికరం కలగడం లేదని ఆవేదన చెందారు.అనంతరం అకాడమిక్ డిఎం ఇ డాక్టర్ కె శివరాం ప్రసాద్ ను కలిసి కాంట్రాక్టు నర్సింగ్ సిబ్బంది సమస్యలను వివరించారు. వారు స్పందిస్తూ కాంట్రాక్టు నర్సింగ్ సిబ్బంది అలాట్మెంట్ ప్రక్రియ పూర్తి అయిందని రెండు వారాల లోపు జీతాలు చెల్లించేందుకు ప్రయత్నిస్తామని యూనియన్ నాయకులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కిషన్ నర్సింగ్ సిబ్బంది నాయకురాలు రజిత, లావణ్య ,సుప్రియ, కే శాంతి రత్న, సుజాత, స్వాతి, విజయలక్ష్మి ,స్వప్న ,మేఘమాల, సంగీత, సౌందర్య తదితరులు పాల్గొన్నారు

# బంద్‌కు సహకరించిన వారికి కృతజ్ఞతలు

- మన ఆలోచన సాధన సమితి మాస్ అధ్యక్షుడు కటకం నర్సింగరావు
- బంద్‌ను విజయవంతం చేయాలని 37 నియోజకవర్గాల్లో మాస్ సభ్యులు కోరారు
- ఊహించిన దానికంటే బంద్ సక్సెస్
- తెలంగాణ ఉద్యమాన్ని తలపించిన బీసీ రిజర్వేషన్లు బంద్






హైదరాబాద్, మేజర్ న్యూస్: మన ఆలోచన సాధన సమితి (మాస్) బీసీ జేఏసీ పిలుపుమేరకు నిర్వహించిన బంద్ ఫర్ జస్టిస్ కు, వ్యవస్థాపకులు కటకం నర్సింగ్, పూర్తి మద్దతు తెలిపినందున ,37 నియోజకవర్గాల లోని మన ఆలోచన సాధన సమితి సభ్యులకు బందును విజయవంతం చేయాలని కోరడం జరిగింది. శనివారం తెల్లవారుజాము నుండి మాస్ సభ్యులు వివిధ నియోజకవర్గాలలోని ఆర్టీసీ బస్సు డిపో ముందు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించడం జరిగింది. రాష్ట్ర కమిటీ సభ్యులతో బందులో పాల్గొన అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు హైదరాబాదులోని పలు బస్ డిపోల ముందు, తెరిచి ఉన్న పెట్రోల్ బంకులు, షాపింగ్ మాల్స్ హొటల్స్, స్కూల్స్, మూసివేపించడం మూసివేపించి బందులో పాల్గొనే విధంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాస్ గౌరవ అధ్యక్షులు గడ్డం నరసింహ గౌడ్, దొంత ఆనందం నేత, పూస నరసింహ బెస్త, రాష్ట్రబిఉపాధ్యక్షులు నేరెళ్ల దేవేందర్ జి, కోరంగి దుర్గారాణి రజక, రాష్ట్రబిప్రధానబికార్యదర్శులు బచ్చనబోయిన శ్రీనివాసులు యాదవ్, గోదా మల్లికార్జున్ గౌడ్, రాష్ట్ర ఆర్గనైజింగ్‌బిసెక్రటరీలు నక్క కాశీనాథ్ నేత, చుక్కల సత్యనారాయణ గంగపుత్ర, రాష్ట్ర కార్యదర్శులు, గునిగంటి చంద్రశేఖర్ గౌడ్, గౌటి రమాదేవి గంగపుత్ర, శ్రీకాంత్ కృష్ణయ్య నాయి, రాష్ట్ర ప్రచార కార్యదర్శులు పెద్దవూర బ్రహ్మయ్య రజక, సామల యాదగిరి వంశ రాజు, జక్కుల బాలరాజు యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధులు, ఆవుల వెంకట్ యాదవ్, మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర, సిలువేరు శంకర్ ప్రజాపతి, రాష్ట్ర కోశాధికారి వడ్డేపల్లి దశరథ సాగర్, రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ మహంకాళి సదాశివుడు నేత, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మారోజు రాజు చారి, మరగొని సత్యనారాయణ గౌడ్, కస్తూరి అశోక్, తుమ్మరి కేశవ్, రామచంద్రం గౌడ్, నర్సింగ్ బీసీ కులాలలోని మేధావులు, విద్యావేత్తలు, కుల సంఘాల నాయకులు, బీసీ ఉద్యమకారులు పాల్గొనడం

## బేసిక్స్ టు అడ్వాన్సెస్ ఇన్ ఎయిర్‌వే బ్రీతింగ్ వర్క్‌షాప్ ను నిర్వహించిన కేర్ హాస్పిటల్స్,

### ప్రాణాలను కాపాడే కీలక నైపుణ్యాలను వైద్యులకు అందించి శక్తివంతం చేయడమే లక్ష్యం




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: అత్యవసర క్లిష్టమైన వైద్య సంరక్షణలో కీలక నైపుణ్యాలను వైద్యులకు అందించి, వారిని మరింత శక్తివంతం చేయాలనే లక్ష్యంతో కేర్ హాస్పిటల్స్, బంజారాహిల్స్, సొసైటీ ఫర్ ఎమర్జెన్సీ మెడిసిన్ ఇండియా సహకారంతో "బేసిక్స్ టు అడ్వాన్సెస్ ఇన్ ఎయిర్‌వే, బ్రీతింగ్ వర్క్‌షాప్" ను నిర్వహించింది. ప్రాణాలను కాపాడే ఈ కార్యక్రమం ద్వారా వైద్యులు ఆరోగ్య సంరక్షణ నిపుణులు ఎయిర్‌వే నిర్వహణ, శ్వాసకోశ మద్దతు వంటి అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన కీలక నైపుణ్యాలను అభ్యసించారు. ప్రాణాపాయ పరిస్థితుల్లో రోగుల వాయుమార్గం, శ్వాస నిర్వహణలో తాజా పద్ధతులు, ప్రోటోకాల్‌లపై అవగాహన కల్పించడమే ఈ వర్క్‌షాప్ లక్ష్యం. అత్యవసర, క్రిటికల్ కేర్ వైద్యులు, అనస్థీషియా నిపుణులు, ఇంటెన్సివిస్టులు, రెసిడెంట్లకు ఉపయోగపడేలా రూపొందించబడింది. ప్రత్యక్ష ప్రదర్శనలు, అనుకరణ ఆధారిత శిక్షణ, నిపుణుల మార్గదర్శక చర్చల ద్వారా ప్రాథమిక నుంచి అధునాతన స్థాయి వరకు జ్ఞానాన్ని అందించారు.తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి 2 క్రెడిట్ అవర్స్‌తో గుర్తింపు ఇచ్చిన ఈ కార్యక్రమంలో ఎయిర్‌వే అంచనా మరియు ప్రణాళిక, ప్రాథమిక అధునాతన ఎయిర్‌వే పరికరాల వినియోగం, బ్యాగ్-మాస్క్ వెంటిలేషన్, ఎండోట్రాషియల్ ఇంట్యూబేషన్, కష్టమైన ఎయిర్‌వే పరిస్థితులలో నిర్వహణ పద్ధతులు, ఆక్సిజన్ థెరపీ, వెంటిలేషన్ విధానాలు సమస్యల పరిష్కారం వంటి అంశాలు ఉంటాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ విశాల్ మహేశ్వరి మాట్లాడుతూ, "ఇలాంటి నైపుణ్య ఆధారిత శిక్షణా కార్యక్రమాలు ఈ సమయంలో చాలా అవసరం. ప్రతి సెకను విలువైన పుడు, శిక్షణ పొందిన చేతులు, స్పష్టమైన విధానాలు మాత్రమే ప్రాణాలను కాపాడగలవు. భారతదేశంలో ఆరోగ్య సిబ్బందిలో క్లినికల్ విశ్వాసాన్ని పెంపొందించడంలో కేర్ హాస్పిటల్స్ తీసుకున్న ఈ అడుగు ఎంతో ప్రశంసనీయం" అని తెలిపారు.ఈ సందర్భంగా కేర్ హాస్పిటల్స్ ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగం జోనల్ హెచ్ఓడి, అసోసియేట్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ కిరణ్ కుమార్ వర్మ మాట్లాడుతూ, "ఎఫెక్టివ్ ఎయిర్‌వే, బ్రీతింగ్ ఇంటర్వెన్షన్ అనేవి ప్రాణాలను రక్షించడంలో తొలి, కీలకమైన దశలు. ఈ వర్క్‌షాప్ వైద్యులకు సైద్ధాంతిక జ్ఞానం మాత్రమే కాకుండా, ఆ జ్ఞానాన్ని నిజమైన పరిస్థితుల్లో ఎలా ఉపయోగించాలో నేర్పుతుంది. అత్యవసర సమయాల్లో ఖచ్చితంగా, వేగంగా స్పందించడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్ మాట్లాడుతూ, "మేము కేవలం క్లినికల్ ఎక్సలెన్స్‌కే ప్రాధాన్యత ఇవ్వం, ప్రతి వైద్యుడు సమయానికి సరైన నిర్ణయంతో సేవలు అందించగలిగే విధంగా వ్యవస్థలను నిర్మించడమే మా లక్ష్యం. ఎయిర్‌వే, బ్రీతింగ్ లాంటి వర్క్‌షాప్‌లు ఒక మంచి మార్పుకు దారితీస్తాయి, ఇవి సంస్థలను మాత్రమే కాదు, మొత్తం ఆరోగ్య రంగాన్ని బలపరుస్తాయని అన్నారు. ఈ వర్క్‌షాప్ క్లినికల్ ఎక్సలెన్స్, వైద్య విద్య అత్యవసర పరిస్థితులపై సంసిద్ధతను పెంచడంలో కేర్ హాస్పిటల్స్ నాయకత్వాన్ని మరింత బలపరుస్తుంది. సిద్ధాంతం మరియు ప్రాక్టీస్ మధ్య ఉన్న తేడాను తగ్గిస్తూ, ఈ కార్యక్రమం ఆరోగ్య సేవలందించే నిపుణుల కోసం సహకార నైపుణ్యాలను పెంపొందించే ఒక మంచి వేదికగా నిలుస్తుంది.

## నిఘా కెమెరా ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనందబాగ్ డివిజన్ పరిధిలోని తిరుమల నగర్ లో రూ 11 వేల ఖర్చుతో ఏర్పాటు చేసిన నిఘా కెమెరా, మైక్ అనౌన్స్మెంట్‌ను మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొ రేటర్ వై.ప్రేమ్ కుమార్, శానిటరీ సూపర్ వైజర్ సిహెచ్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మౌలా లి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాద వ్, వెంకటేష్, మైనార్టీ నేత షకీల్ తదితరులు పాల్గొన్నారు

## హెచ్ఎండిఏ ఉద్యోగులకు మట్టి దీపాల పెట్టెలను పంపిణీ చేసిన కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్







హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): దీపావళి పండుగ సందర్భంగా హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ శనివారం రోజు హెచ్ఎండిఏ ప్రధాన కార్యాలయం అమీర్పేటలో అధికారులకు మరియు సిబ్బందికి రంగురంగుల మట్టి దీపాల పెట్టెలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హెచ్ఎండిఏ కమిషనర్ ఉద్యోగులందరికీ ముందస్తుగా హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్ శ్రీవత్స కోట, ఐఏఎస్, సలహాదారు బ్రిగేడియర్ సోమశంకర్ ఎస్ ఎం (రిటైర్డ్), చీఫ్ ఇంజనీర్ బి. రవీందర్ మరియు ఇతర సీనియర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీని గెలిపించాలని కోరుతూ మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ ప్రచారం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సందర్భంగా శనివారం బీజేపీ అభ్యర్థి లంకల దీపిక్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయనకు మద్దతుగా మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. బోరబండలోని బూత్ నెంబర్ 376 లో అక్కడి నాయకులతో కలిసి ఆయన ప్రచారం చేశారు. జూబ్లీ హిల్స్ నియోజక వర్గం అభివృద్ధి చెందాలంటే బీజేపీతోనే సాధ్యమని, కమలం గుర్తుకు ఓటు వేసి ఒక్క సారి బీజేపీ అభ్యర్థి లంకల దీపిక్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, నరసింహ, ఆశాలత, దీపిక, రవి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ హెడ్ ఇండియా సంస్థ సేవలు అభినందనీయం

కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్





హఫీజ్ పేట్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని కృషి నగర్ కాలనీలో లోటస్ లేక్ వ్యూ అపార్ట్మెంట్స్, వివేకానంద అపార్ట్మెంట్స్ లలో వాటర్ హెడ్ ఇండియా సంస్థ సౌజన్యంతో రూ.3 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన బోర్ పునరుద్ధరణ పనులు పూర్తయిన సందర్భంగా వాటర్ హెడ్ ఇండియా సంస్థ సభ్యులు, అపార్ట్మెంట్స్ అసోసియేషన్ సభ్యులతో కలసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ కృషి నగర్ కాలనీలోని లోటస్ లేక్ వ్యూ అపార్ట్మెంట్స్, వివేకానంద అపార్ట్మెంట్స్ లలో వాటర్ హెడ్ ఇండియా సంస్థ సౌజన్యంతో రూ. 3 లక్షలతో చేపట్టిన బోర్ పునరుద్ధరణ పనులు, ఇంకుడు గుంతల పనులు పూర్తయిన సందర్భంగా వాటర్ హెడ్ ఇండియా సంస్థ సభ్యులు, అపార్ట్మెంట్స్ అసోసియేషన్ సభ్యులతో కలసి ప్రారంభించడం జరిగిందని, అపార్ట్మెంట్స్ లో బోరు పునరుద్ధరణ పనులు ఇంకుడు గుంతలను నిర్మించడం చాలా అభినందించదగ్గ విషయం అని అన్నారు. వాటర్ హెడ్ ఇండియా సంస్థ సేవలు అమోఘం అని, కాలనీలలో సామాజిక దృక్పథంతో సమాజ సేవకు వారు చేస్తున్న సేవలు చాలా గొప్పవి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కృషి నగర్ కాలనీ వాసులు జనరల్ సెక్రెటరీ వంశీ కృష్ణారెడ్డి, జానకి రామ్, శ్రీకాంత్ రెడ్డి, మహేందర్, కమలాకర్ రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, శ్రీనివాస్, సురేష్ రెడ్డి, చంద్ర ఓబుల్ రెడ్డి, సురేష్, శ్రీనివాస్, రాధిక, లక్ష్మీ, విజయ్ కుమార్, వాటర్ హెడ్ ఇండియా సంస్థ సభ్యులు కృష్ణ, విజయరేఖ తదితరులు పాల్గొన్నారు.

# దుగ్గిరాల సోమేశ్వరరావు నాటక రంగానికి చేసిన సేవలు మరువలేనివి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 18: దుగ్గిరాల సోమేశ్వరరావు నాటక రంగానికి చేసిన సేవలు మరువలేనివని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ కె వి రమణాచారి అన్నారు. ప్రముఖ నటులు, దర్శకులు దుగ్గిరాల సోమేశ్వరరావు 93వ జయంతి వేడుకలు రసరంజని నాటక సంస్థ ఆధ్వర్యంలో నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వ విద్యాలయం ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రమణ చారి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దుగ్గిరాల సోమేశ్వరరావు ఆత్మీయ పురస్కారాలను రంగస్థల నాటక రచయిత, నటుడు జె.శశిమోహన్, రంగస్థల టి.వి., సినిమా నటి ఎ.నాగమణి, చైతన్య భారతి సంగీత, నృత్య నాటక పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాయప్రోలు భగవాన్ కు ప్రదానం చేసి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. సోమేశ్వరరావు నటుడిగా రచయితగా నాటక రంగానికి ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో కేంద్రీయ విశ్వవిద్యా లయం విశ్రాంత ఆచార్యులు డాక్టర్ డి.ఎస్. ఎన్ మూర్తి, రంగస్థల నటులు, దర్శకులు అమరేంద్ర, సంగీత నాటక అకాడమీ పుర స్కారగ్రహీత డాక్టర్ డి. విజయభాస్కర్ పాల్గొన్నారు. ముందుగా మల్లీశ్వరి ఆర్ట్స్ నిర్వహణలో నువ్వో సగం, నేనోసగం నాటికను పొలిమెట్ల సుబ్బారావు దర్శకత్వంలో ప్రదర్శించిన నాటకం ఆకట్టుకుంది.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ జేఏసీ బంద్ కు కాంగ్రెస్ పార్టీ మద్దతు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో స్థానిక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి చేపట్టిన తెలంగాణ రాష్ట్ర బీసీ బంద్ కార్యక్రమంలో అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ బీసీలకు న్యాయం చేయాలని కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ పిలుపునిచ్చిన బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇచ్చింది.బీసీల పట్ల నిజమైన చిత్త శుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,తెలంగాణలో బీసీలు విద్య,ఉద్యోగ ,ఉపాధి రాజకీయాలలో (స్థానిక సంస్థల ఎన్నికల్లో) బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలనే కృతనిశ్చయంతో , దృఢ సంకల్పంతో బీసీలకు 42% రిజర్వేషన్లు సాధించే దిశగా కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుందని అన్నారు. అసెంబ్లీలో బీసీ బిల్లు ఆర్డినెన్సు ను ప్రవేశపెడితే బీజేపీ ,భారస పార్టీలు మద్దతు ఇచ్చినట్లే ఇచ్చి కోర్టు నాటకమాడి స్థానిక ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్ రాకుండ అడ్డుకుని,బీసీలను మోసం చేసిన బీసీ ద్రోహులు ఈ బీజేపీ,భారస పార్టీలని అన్నారు..రాష్ట్రంలో బీజేపీ 8 ఎంపీలు (ఇద్దరు కేంద్ర మంత్రులతో )సహ ఉండి ఏంటి ఉపయోగమని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర బీజేపీ సర్కార్ మెడలు వంచి బీసీ బిల్లును ఆమోదింపజేసి చట్టం ద్వారా 9 వ షెడ్యూల్ లో చేర్చడానికి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తే సహకరించాల్సిన బీజేపీ,భారస పార్టీ మొహం చాటేశాయి.బీజేపీ,భారస పార్టీలు ద్వంద్వ వైఖరిని అవలంబిస్తూ బీసీలకు ద్రోహం చేస్తున్నాయి.తెలంగాణలో పూర్తి స్థాయిలో సమగ్ర కులగణన చేసి బీసీలకు న్యాయం చేసిందే కాంగ్రెస్ పార్టీ.బీసీ ప్రధాని, బీసీ ఉపరాష్ట్రపతి,బీసీ కేంద్ర మంత్రులు ఉన్నారు అని గొప్పలు చెప్పుకునే కేంద్ర బీజేపీ పార్టీ,నిజంగా బీసీలపట్ల చిత్త శుద్ధి ఉంటే బీసీల సంక్షేమం కోసం దేశ వ్యాప్తంగా కులగణన చేసి బీసీలకు న్యాయం చేకూర్చే దిశగా పనిచేయాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిసి ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ బీసీ బంద్..!!



ముషీరాబాద్, మేజర్ న్యూస్ : 42 శాతం బీసీ రిజర్వేషన్లలి కోసం బీసీ సంఘాల జెఎసి పిలుపు మేరకు చేపట్టిన "తెలంగాణ బంద్ (బీసీ బంద్)"కు భారతీయ జనతా పార్టీ సంపూర్ణంగా మద్దతు తెలిపింది.దీనిలో భాగంగా బిజెపి ముషీరాబాద్ నియోజకవర్గం ఆధ్వర్యంలో నాయకులు, ఆర్ టి సి క్రాస్ రోడ్స్ లో రాస్తా రోకో నిర్వహించి, తెరచివుంచిన వ్యాపార దుకాణాలను మూయించారు. ముఖ్య నేతలు మాట్లాడుతూ,బీసీ రిజర్వేషన్ అమలు కాదని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ చెప్పారు. అన్నీ తెలిసి కూడా బీసీలను మోసం చేస్తున్నారు.గతంలో ఇదే విధంగా కేసీఆర్ ఒక సారి సర్వేచేశారు. బీసీ కమీషన్ వేశారు. ఎన్ని వేసిన నిజాయితీ లేదు కాబట్టి అమలు కాలేదు.రెండు పార్టీలు బీసీల పట్ల మొసలికన్నీరు కరుస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణలో బీసీ ని సీఎం చేస్తా అని ప్రకటించిన ప్రధాని.. శ్రీ నరేంద్ర మోదీ వారి క్యాబినెట్ లో 27 మంది ఓబీసీమంత్రులు ఉన్నారని.బీజేపీ బి సి ల పట్ల నిజాయితీతో వ్యవహరిస్తుందని అన్నారు. కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యులు పూస రాజు,నియోజకవర్గం ఇన్చార్జి రమేష్ రామ్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఏ.వినయ్ కుమార్,బిజెవైఎం సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు మద్దూరి శివాజీ, డివిజన్ అధ్యక్షులు వి. నవీన్ కుమార్,రాజశేఖర్,మరియు సీనియర్ నాయకులు చారి, బద్రీనారాయణ,రత్న సాయిచంద్, శ్రీకాంత్,దామోదర్, నవీన్ ,ఆనంద్ రావు,ఉపేందర్, సురేష్,మోహన్ సత్యానారాయణ,భరత్, ప్రశాంత్,మరియు పెద్ద సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సినీ నేపథ్య గాయకులకు ఆనంద భైరవి పురస్కారాలు ప్రదానం



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 18 : భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ప్రముఖ సాంస్కృతిక సంస్థ ఆనంద భైరవి ఆధ్వర్యంలో తెలుగు, హిందీ సినీ గీత విభావరి రవీంద్రభారతిలో నిర్వహించారు. ప్రముఖ గాయని, గాయకులు శారదా సాయి షానవాజ్. డాక్టర్ మురళి, శశి కుమార్, అపర్ణ, మానస ,అస్మిత తదితరులు అలనాటి చిత్రాలలోని మధుర గీతాలు ఆలపించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యాన వనశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డి చక్రపాణి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రముఖ నేపథ్య గాయని మాళవిక , గాయకుడు సందీప్ లను ఆనంద భైరవి ఉత్తమ నేపథ్య గాయని, గాయకుల పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళా పోషకులు వెంకట రావు, శ్రీనివాస్ రావు, ఎస్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. గాంధీ వ్యాఖ్యానం చేయగా వేదిక పై వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను సత్కరించారు.

## దివ్యాంగ పిల్లలతో దీపావళి పండుగ సంబరాలు జరుపుకున్న జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: దీపావళి పండుగను పురస్కరించుకుని దివ్యాంగ పిల్లలు స్వయంగా తయారుచేసిన ప్రమిదలు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని,ఇది ఎంతో ఆశ్చర్యకరమని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో దీపావళి పండుగ నేపథ్యంలో దివ్యాంగ విద్యార్థులు స్వతహాగా తయారు చేసిన ప్రమిదలను వారు ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్‌కు అందజేసి,దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ ఏ.డి. రాజేందర్, వెంకట్ మేనేజర్ శాంతి వెంకట్,విద్యాస్ సంస్థ సంకల్ప సంస్థ ప్రతినిధి రోజు ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన మోసపూరిత విధానాలతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కలేదు : ఎర్రబెల్లి సతీష్ రావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ ఎర్రబెల్లి సతీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ బంద్లో భాగంగా ఆల్విన్ కాలనీ డివిజన్ మహంకాళి నగర్ చౌరస్తాలో కార్యకర్తలు కలిసి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిర్వహించిన ధర్నాలో అయినా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ బిసి వర్గాల రిజర్వేషన్ పై కోర్టు తీర్పు వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం అయిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన మోసపూరిత విధానాలతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా పోయిందన్నారు.



## పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది : బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్




నిజాంపేట్ మేజర్ న్యూస్ : పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో, ప్రజల భద్రతకు భరోసా కల్పించడంలో, చట్టాలను పరిరక్షించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని, విధి నిర్వహణలో పోలీసు అమరవీరులు అందించిన త్యాగాలు మరువలేనివని, పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ కొనియాడారు. శనివారం పోలీస్ అమలువీరుల దినోత్సవం సందర్భంగా మానవతా భావాన్ని ప్రతిబింబిస్తూ జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఆవరణలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడే లక్ష్యంతో జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ ఆధ్వర్యంలో ఈ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం రక్తదానం చేసిన వారికి గుర్తింపుగా సర్టిఫికెట్లు, రోడ్డు భద్రత అవగాహనలో భాగంగా హెల్మెట్లు అందజేశారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 400 మంది జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలు, అలాగే పారిశ్రామిక వాడలోని పలు పరిశ్రమల ఉద్యోగులు పాల్గొని రక్తదానం చేశారు. రక్త దాతలను బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, సీఐ గడ్డం మల్లేష్ అభినందించడంతో పాటు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, ఇతర సిబ్బంది కూడా రక్తదానంలో పాల్గొన్నారు.

# కర్మన్‌ఘాట్ శీ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో లక్ష ఆపై విరాళం అందించిన దాతలకు డోనార్ కార్డులు జారీ

### దాతలు విరివిగా విరాళాలు అందించండి : ఆలయ అభివృద్ధికి సహకరించండి : ఆలయ ఈవో లావణ్య

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ప్రసిద్ధి చెందిన కర్మన్ ఘాట్ శ్రీ హనుమాన్ దేవస్థానములో ఒక లక్ష ఆపైన విరాళము అందించిన దాతలకు డోనార్ కార్డులు జారీ చేసునట్లు ఆలయ ఈవో ఎల్ లావణ్య తెలిపారు. ఈ కార్డులతో దాతలు శ్రీ స్వామి వారి దర్శనములతో పాటుగా సంవతరములో ఒక రోజు వారికి వేద ఆశీర్వచనం, స్వామి వారి శేష వస్త్రములు, ప్రసాదములు అందించబడుతున్నాయి. దీనిలో భాగంగా శనివారం దాతలు ముఖేష్ కుమార్, సల్కుటి చంద్ర శేఖర్ రెడ్డి, గుంటుపల్లి సుధీర్, కొప్పునూర్ శివ కుమార్ లకు డోనార్ కార్డులు జారీ చేయడం జరిగినది. దాతలు అధిక విరివిగా విరాళములు అందించి ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆమె కోరారు. స్థానిక కార్పొరేటరు వంగ మధుసూదన్ రెడ్డి సహకారముతో జి.హెచ్. యం.సి. ద్వారా ఆలయములో సుమారు 8.00 లక్షల వ్యయముతో డ్రైనేజి పైపు లైన్లు వేయు పనులకు శనివారం పూజ కార్యక్రమము నిర్వహించి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా దేవాలయము చుట్టూ రూ.1.00 కోటి రూపాయల అంచనా విలువతో సి.సి. రోడ్డు వేయుటకు కూడా జి.హెచ్. యం.సి ద్వారా నిధులు మంజూరు అయినవని, త్వరలో అట్టి పనులు కూడా ప్రారంభమవుతాయని



ఆమె పేర్కొన్నారు.కార్యక్రమములో ఆలయ చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి, సింగంశెట్టి శ్రీనివాస్, కొంద్ర సంతోష్ కుమార్, తోకటి కిరణ్ కుమార్, ఎనుముల రవీందర్ రెడ్డి, కుకునూరి గోపాల్ రెడ్డి, బండిగారి శ్రీనివాస్ గౌడ్, ఎక్స్ అఫీషిఓ మెంబర్ అర్చక ఎస్. అంబా ప్రశాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎపిఎఫ్‌సి ఇండియా బాక్సింగ్‌బే తొలి భారతీయ కాంబాట్ స్పోర్ట్స్ ఈవెంట్స్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: భారత కాంబాట్ క్రీడలకు చరిత్రాత్మక మైలురాయిగా, మాజీ లైట్‌వెయిట్ చాంపియన్ ఆంథనీ పెటిస్ నేతృత్వంలోని ఆంథనీ పెట్టిస్ ఫైటింగ్ ఛాంపియన్‌షిప్ ఇండియా భారత నటుడు, వ్యాపారవేత్త రానా దగ్గుబాటి సంయుక్తంగా ప్రమోట్ చేస్తున్న ఈవెంట్స్ ఇప్పుడు యూఎఫ్‌సీ యాప్‌లో గ్లోబల్‌గా ప్రసారం కాబోతున్న తొలి భారతీయ పోటీలు అవుతున్నాయి.ఈ మైలురాయి భారతీయ అథ్లెట్లకు అప్రతిహత అవకాశాలను తెరవడంతో పాటు, భారత %వీహీూ% ఫైటర్లకు, ప్రొఫెషనల్ బాక్సర్లకు ప్రపంచ ప్రేక్షకుల ముందు తమ ప్రతిభను ప్రదర్శించే ప్రత్యక్ష మార్గాన్ని సృష్టిస్తోంది.డిసెంబర్ 5న ఎపిఎఫ్‌సి ఇండియా 1 , డిసెంబర్ 21న బాక్సింగ్‌బే 4 మొదటి రెండు ప్రసారమయ్యే ఈవెంట్స్‌గా ఉంటాయి. బెంగళూరు, విశాఖపట్నం ఈవెంట్లకు ఆతిథ్య నగరాలుగా పరిగణించబడుతున్నాయి. ఇది భారత కాంబాట్ స్పోర్ట్స్‌కి గ్లోబల్ స్థాయిలో కొత్త యుగాన్ని సూచిస్తుంది.ఆంథనీ పెటిస్, ఇండియా ప్రమోటర్, అన్నారు: ఎపిఎఫ్‌సిను మొదటిసారిగా భారతదేశానికి తీసుకురావడం నాకు ఎంతో ఉత్సాహంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఫైటర్లకు అవకాశాలు కల్పించే మా లక్ష్యానికి ఇది ఒక గొప్ప మైలురాయి. ద్వా యుఎఫ్‌సి ఫైట్ పాస్ ద్వారా భారత ప్రతిభను అంతర్జాతీయ వేదికపై ప్రదర్శించడంలో మాకు గర్వంగా ఉంది. ఇది %వీహీూ% అభిమానులను ప్రపంచవ్యాప్తంగా కలుపుతుంది." బాక్సింగ్‌బే క్రీడను పాప్ కల్చర్‌తో మిళితం చేసి భారతదేశంలో బాక్సింగ్‌కు కొత్త గుర్తింపును ఇవ్వాలనే ఆలోచనతో ప్రారంభమైంది. ఇప్పుడు మా ఈవెంట్స్ యూఎఫ్‌సీ యాప్‌లో గ్లోబల్‌గా ప్రసారం అవుతుండటం మహత్తరమైన ముందడుగు. ఇది భారత బాక్సర్లకు ప్రపంచ స్థాయి పోటీలలో క్యానెలో వర్సెస్ క్రాఫోర్డ్ వంటి ఈవెంట్స్‌లో తమ స్థానం చూపించుకునే అవకాశం ఇస్తుంది. మన దేశానికి నిశాంత్ దేవ్ వంటి గొప్ప బాక్సర్లను తీసుకురావడంలో ఇది దోహదం చేస్తుంది." అభిమానుల సంఖ్యలో వేగంగా ఎదుగుతున్న మార్కెట్. ఈ ఫైట్‌పాస్ ఈవెంట్స్ మార్కెట్‌లో కొత్త తారలను నిర్మించడంలో, క్రీడను తదుపరి స్థాయికి తీసుకెళ్లడంలో సహాయపడతాయి." ఈ చారిత్రక అభివృద్ధి భారత కాంబాట్ స్పోర్ట్స్ రంగంలో కొత్త దశకు నాంది పలుకుతోంది.ఫైటర్లకు ఇది గ్లోబల్ అవకాశాల నేరమైన మార్గం. అభిమా నులకు ఇది అంతర్జాతీయ ప్రమాణాల పోటీలను ప్రత్యక్షంగా వీక్షించే అను భవం. పరిశ్రమకు ఇది భారతదేశాన్ని ప్రపంచ కాంబాట్ స్పోర్ట్స్ పటంలో కొత్తగా ప్రతిష్టించడమే కాకుండా, స్థానిక స్థాయిలో క్రీడా అభివృద్ధికి కొత్త ఊపును ఇస్తుంది.

# డ్రైనేజీ నాలాలను పరిశీలించిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: డ్రైనేజీ మురుగునీరు, కెమికల్ నేటితో కలిపి బాక్స్ నాళాలోకి వదులుతున్నారని కాలనీవాసులు ఫిర్యాదు మేరకు శనివారం మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి ఆయా ప్రాంతాలను పరిశీలించారు. డివిజన్ పరిధిలోని ఆటోనగర్ డంపింగ్ యార్డ్ నుంచి వచ్చే స్మార్ట్ వాటర్ లైన్ ద్వారా కలుషితమైన కెమికల్ నీరు సహారా ఎస్టేట్ వెనుక బాక్స్ నాలలోకి చేరుతుందని ఇది అధికారుల నిర్లక్ష్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే నాలాలో పేరుకుపోయిన మట్టిని తొలగించాలని, కెమికల్ నీటి ప్రవాహాన్ని వెలువరించాలని ఆదేశించారు. అక్రమంగా బాక్స్ ట్రైన్ నాళాలు స్థానికులు ఎవరైనా డ్రైనేజీ కనెక్షన్లు కలిపితే కఠినంగా వ్యవహరించి చట్టపరమైన చర్యలు తీసుకొని నిర్మాణాలు విధిస్తామని హెచ్చరించారు.

## ఘనంగా ఆకాశవాణి 90 వసంతాల వేడుకలు






రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 18 : నిరంతర సమాచార స్రవంతిగా విజ్ఞాన వినోదాల మేళవింపుగా ప్రజా ప్రసార మాధ్యమంలో తరతరాలుగా విశిష్ట సేవలను అందిస్తూ.. ప్రజాభిమానాన్ని చూరగొన్న ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ఆధ్వర్యంలో రవీంద్ర భారతి ప్రధాన వేదికగా శనివారం జరిగిన భక్తి లలిత సంగీత విభావరి ఆహుతులను అమితంగా ఆకట్టుకుంది. ఆకాశవాణి ప్రజా ప్రసార మాధ్యమంగా 90 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా జరుగుతున్న ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా భక్తి లలిత సంగీత విభావరి అని నిర్వాహకులు తెలిపారు. ప్రముఖ సంగీత విద్వాంసులు, భక్తి లలిత సంగీతం తో పాటు ఎందరో సినీ నేపథ్య గాయకులను తెలుగు ప్రజలకి పరిచయం చేసిన కోమండూరి రామాచారి నేతృత్వంలో జరిగిన ఈ సంగీత విభావరి ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంది.... తెలుగు ప్రజల మదిలో చిరస్థాయి గా నిలిచిపోయిన ఆకాశవాణి లలిత భక్తి సంగీత విద్వాంసులు విధుశీమణులు, రచయితలు రావు బాల సరస్వతి , దేవులపల్లి కృష్ణశాస్త్రి, పాలగుమ్మి విశ్వనాథం, బాలాంత్రపు రాజనీకాంతారావు, చిత్తరంజన్,శ్రీమతి చిల్లర భవానీ దేవి, ఇంద్రగంటి శ్రీకాంతశర్మ, డాక్టర్ సి. నారాయణ రెడ్డి గతంలో ఆకాశవాణి కి పరిచయం చేసిన భక్తి లలిత గీతాలు అలాగే దేశభక్తి గీతాలను ఈ కార్యక్రమం ద్వారా మరోసారి ప్రేక్షకులకి పరిచయం చేశారు. కార్యక్రమానికి ఇటీవల జాతీయ అవార్డ్ అందుకున్న సినీ గేయ రచయిత కసర్ల శ్యామ్, ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ప్రోగ్రామ్ హెడ్ సుంకసారి రమేష్ పాల్గొని స్వర్గీయ రావు బాల సరస్వతి చిత్రపటానికి నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆకాశవాణి తెలంగాణ రీజినల్ ఛానల్ మేనేజర్ బి హరిసింగ్ , దూరదర్శన్ డెప్యూటీ డైరెక్టర్ ఎన్ వి రమణ , ఆకాశవాణి హైదరాబాద్ న్యూస్ విభాగతిపతి ఎమ్మెస్ మహేష్ , వాణిజ్య విభాగాదిపతి టీ. ప్రసన్న తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తి లలిత సంగీత విభావరి గాయని, గాయకులను ఆకాశవాణి అధికారులు సత్కరించారు.

# ప్రజా వ్యతిరేక కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్‌లను ఓడించండి

### అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకండి : చేపూరి రాజు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్: ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తు, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాయ మాటలతో పబ్బం గడుపుతున్న కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చేపూరి రాజు తెలిపారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని చెప్పి పూర్తి చేయకుండా మోసం చేయడం, దళిత బందు స్కీమ్ లు తీసుకువచ్చి ఎన్నికల్లో లబ్ది పొందాలని చూడడం లాంటి అమలు హామీలు గుప్పించి ప్రజల ఆగ్రహానికి గురైందన్నారు. 11 సంవత్సరాలుగా కేంద్రంలో ఉన్న బిజెపి నల్లదనం తీసుకువచ్చి పేదల ఎకౌంట్‌లో 15 లక్షలు వేస్తానని చెప్పి మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో రెండు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి అంబేద్కర్ అభయ హస్తం కింద 12 లక్షలు ఇస్తామని చెప్పి ఇంత వరకు అమలు చేయకపోవడం, ప్రతి నిరుపేదకు సొంతింటి కళను నెరవేరుస్తామని చెప్పి ఇచ్చిన హామీని అమలు చేయకుండా మోసం చేస్తున్నాయని రాజు మండి పడ్డారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పార్టీలకు బుద్ధిచెప్పాలని, ప్రజా సంక్షేమం కోసం జూబ్లి హిల్స్ ఉప ఎన్నికల్లో అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఆసిఫ్‌నగర్ మండలంలో ప్రభుత్వ స్థలాలను పరిరక్షించడంలో సత్తాను చాటిన మండల తహసీల్దార్ సిరిప్రగడ జ్యోతి







సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: అది అక్షరాల జిల్లా రెవెన్యూ మండల పరిధిలో పెద్దది,ప్రభుత్వ స్థలాలు బాగా కలిగిఉన్న మండలంగా ఆసిఫ్‌నగర్ మండలం ఎంతో పేరుగాంచింది. ఈ మండలంలో గతంలో ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురిఅయింది. అయితే గత రెండు ఏళ్ళక్రితం ఇక్కడి మండల తహసిల్దార్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన సిరిప్రగడ జ్యోతిమాత్రం ప్రభుత్వ స్థలాల పరిరక్షణలో ప్రత్యేక చొరవ తీసుకుని,భూకబ్జాదారులనుంచి ప్రభుత్వ స్థలాలను రాబట్టడమేగాక, అట్టి స్థలాల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తున్నారు. మండల పరిధిలోని పలు ప్రాంతాల్లోగల ప్రభుత్వ స్థలాలను,మండల సిబ్బందితోకల్సి కబ్జాదారుల భరతంపట్టి,వారినుంచి ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకుని,తనవంతు కృషి చేశారు. గత కొన్ని దశాబ్దాలుగా కుల్సుంపురా గ్రామం అప్పర్ ధూల్‌పేట్‌లోని శివలాల్‌నగర్‌లోగల సర్వే నెం.50లో 2.30 ఏకరాల ప్రభుత్వ స్థలాన్ని స్థానికంగానున్న రౌడీషీటర్ ఆశోక్‌సింగ్ హజారి కబ్జాలో ఉన్న సుమారు రూ.110 కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాన్ని కబ్జాబారినుంచి రక్షించడంలో మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి ఎంతో కీలక పాత్రను పోషించారు. అయితే గతంలోకూడ ఇదే స్థలాన్ని అప్పటి రెవెన్యూ అధికార,సిబ్బంది భారీ సంఖ్యలో పోలీసులను మోహరించి, అక్రమ కట్టడాలను కూల్చివేసి,చేతులుదులుపుకోవడంతో, భూకబ్జాదారుడు ప్రభుత్వ స్థలాన్ని తిరిగి తనవశం చేసుకున్నాడు. అయితే ఈసారిమాత్రం స్థానిక మండల తహసిల్దార్‌మాత్రం, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఆదేశాల మేరకు ప్రభుత్వ స్థలాన్ని కాపాడడంలో ప్రత్యేక చొరవ తీసుకోవడంలో పూర్తి దృష్టిని కేంద్రీకరించారు. ఇదిలా ఉండగా ఈసారి ఇక్కడి ప్రభుత్వ స్థలాన్ని కాపాడేందుకు ఏకంగా హైడ్రా అధికారులు రంగ ప్రవేశం చేయడంతో ఒక్కసారిగా భూకబ్జాదారుడి గుండెల్లో రైళ్లు పరుగెత్తాయి. ఇంకే ముంది.....హైడ్రా అధికార సిబ్బందికి ఆసిఫ్‌నగర్ మండల అధికార, సిబ్బందితోపాటు గోషామహల్ డివిజన్ పోలీసు బలగాలు,బల్దియా అధికారులందరు సమిష్టిగా రంగంలోకి దిగి,కబ్జాకు గురిఅయిన 2.30 ఏకరాల ప్రభుత్వ స్థలంలో వెలిసిన అక్రమ కట్టడాలను జె.సి.బి. మిషన్లతో పూర్తిగా ఖూల్చివేసి, భూకబ్జాదారుడినుంచి ప్రభుత్వ స్థలాన్ని కైవసం చేసుకుని,వెంటనే ప్రభుత్వ స్థలంచుట్టూ ఇనుప చువ్వలతో ప్రత్యేకంగా ఫెన్సింగ్ వేసి,స్థల పరిరక్షణకు హైడ్రా అధికారులు తమ తరపున ప్రత్యేకంగా సెక్యూరిటీ గార్డులను రంగంలోకి దింపింది. ప్రభుత్వ స్థలంలో నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చివేత కార్యక్రమంలో హైడ్రా డిఏస్పీ తిరుపతి, సి.ఐ. నర్సింహా,మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి,మండల సిబ్బంది నరసింహారెడ్డి, స్వాతి,కిరణ్,పశాంత్‌రెడ్డి,నర్సింగ్‌రావు,గోషామహల్ డివిజన్ ఏ.సి.పి. సుదర్శన్,మంగళ్‌హాట్ ఇన్స్పెక్టర్ ఎం. మహేష్,డి.ఐ. మహేందర్,ఎస్.ఐ.లు వినోద్,శృతి,తోట అనూష,గోషామహల్ ఎస్.ఐ. అజీత్‌సింగ్‌తోపాటు హైడ్రా అధికార సిబ్బంది,బల్దియా సిబ్బంది,స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## చార్మినార్‌లోని చారిత్రాత్మకమైన శ్రీభాగ్యలక్ష్మి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రిధేష్ జాగిర్దార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: దీపావళి దంతేరస్ పండుగను పురస్కరించుకుని శనివారం ప్రాణిమిత్ర రమేష్ జాగిర్దార్ మెమోరియల్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి రిథేష్ జాగిర్దార్ ప్రత్యేకంగా చార్మినార్‌లోని చారిత్రాత్మకమైన శ్రీ భాగ్యలక్ష్మి దేవాలయంను సందర్శించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్టీ శశికళనుకల్సి దీపావళి పండుగ శుభకాంక్షలు తెలియజేశారు.

## కాంగ్రెస్ నేత మంద భాస్కర్‌కు మాతృవియోగం

### మైనంపల్లి పరామర్శ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి భరత్ నగర్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకు డు మంద భాస్కర్ తల్లి మంద సుగుణమ్మ గత కొద్ది రోజుల క్రితం కన్నుమూశారు. సమాచారం అందుకున్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు శనివారం మృతురాలి నివాసానికి వెళ్లి కుటుంబీకులను పరామర్శించారు. సుగుణమ్మమృతిపట్ల తన సానుభూతిని తెలియజేశారు. పరామర్శిం చిన వారిలో కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, హమీద్, వెంకటేష్ తదితరులు ఉన్నారు

## బీసీలకు 42శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని వామపక్ష పార్టీల డిమాండ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బీసీ బిల్లును పార్లమెంట్లో వెంటనే ప్రవేశపెట్టి, బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని వామపక్ష పార్టీల డిమాండ్ చేసాయి. శనివారం బీసీలకు విద్య, ఉద్యోగం, రాజకీయ, ఉపాధిలో 42శాతం రిజర్వేషన్ కలిపించాలని, బీసీ జేఏసీ, సీపీఐ, సిపిఎం, వామపక్షల పార్టీలు బీసీ ఫర్ జస్టిస్ తెలంగాణ బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాచుపల్లి మండల పరిధిలోని ప్రగతి నగర్ మూడు కోతుల చౌరస్తా నుండి ప్రగతి నగర్ కమాన్ మీదుగా మూడు కోతుల చౌరస్తా వరకు సీపీఐ, సిపిఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి, తెలంగాణ బంద్ ను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమనికి సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్, సిపిఎం మండల నాయకులు ఎం.చంద్రశేఖర్ అధ్యక్షత వహించగా, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. యేసు రత్నం, సీపీఎం జిల్లా నాయకులు వెంకట రామయ్య ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 1970దశకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీల పోరాటాలు ఉధృతంగా కొనసాగుతున్న సమయంలో పెరియార్ రామస్వామి, జయప్రకాష్ నారాయణ లాంటి అనేక మంది మేధావులు అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. అనంతరం 1979లో బీసీల సామజిక, ఆర్థిక, ఉద్యోగ, ఉపాధి కోసం మండల కమిషన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దానిని జీర్ణించుకోలేని కొంత మంది మతోన్మాద శక్తులు మండల కమిషన్ కు వ్యతిరేకంగా కమండల్ ఉద్యమాన్ని తీసుకు వచ్చి, ఆనాడు బీసీలకు అన్యాయం చేశారని గుర్తు చేశారు. అప్పుడు పోరాటాల వల్ల తమిళనాడు రాష్టంలో బీసీలకు 50శాతం రిజర్వేషన్ అమలు అయినా, బీసీ ద్రోహులు ఇది భారత దేశ వ్యాప్తంగా అమలు అవుతుందనే ఆలోచనతో సుప్రీంకోర్టులో వేయడం వల్ల సుప్రీంకోర్టు మొత్తంగా 50శాతనికి సిజ్ చేసిందని అన్నారు. అప్పడి నుండి అనేక సార్లు ఆడపదడప బీసీ పోరాటాలు జరుగుతున్న అంతగా చర్చలోకి రాలేదని, గత కొంతకాలంగా బీసీ పోరాటం ఉధృతంగా కొనసాగుతున్న సమయంలో రాహుల్ గాంధీ బీసీకి మేము అనుకూలం అని ప్రకటించి, తరువాత బీసీలకు 42శాతం ఇస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి గవర్నర్ కు పంపడం జరిగిందని అన్నారు. ఇప్పుడు అదే మతోన్మాద, బీజేపీ పార్టీ బీసీ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశ పెట్టకుండా కాలయాపన చేస్తుందని, వెంటనే బీసీ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశ పెట్టలని, అలాగే రాగ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున బీసీ, ప్రజలను చేతన్యం పరిచి దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హేచ్చరించారు. ఈ కార్యక్రమం సీపీఐ నాయకులు ఆశి. యాదయ్య, పొన్నికంటి దస్తగిరి, కె. శివ, కె. మల్లయ్య, సీపీఎం నాయకులు వెంకట రాజ్యం, బాల వెంకటేశ్వర్లు , కృష్ణయ్య, శంకర్ రావు, భారత్, లక్ష్మణ్, బాలుపిరు, సంతోష్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

### సమాన అవకాశాల కోసం చేసే న్యాయమైన పోరాటం : దండుగుల స్వామి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఇది ఏ ఒక్క వర్గానికి వ్యతిరేకంగా కాదని, సమాన అవకాశాల కోసం చేసే న్యాయమైన పోరాటమని, ఈ ఉద్యమం బీసీల భవిష్యత్తు కోసం మలుపు తిప్పే దిశగా సాగుతుందని బీఆర్ఎస్ పార్టీ సంయుక్త కార్యదర్శి దండుగుల స్వామి అన్నారు. శనివారం ప్రగతినగర్‌లో బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా బంద్ సాఫీగా కొనసాగింది. ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ సంయుక్త కార్యదర్శి దండుగుల స్వామి మాట్లాడుతూ బీసీలు రాష్ట్ర అభివృద్ధికి ప్రధాన భూమిక పోషిస్తున్నారని, నేటికి బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, విద్యా పరంగా పక్కన పెడుతున్నారని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించడం సమాజ న్యాయం కోసం తప్పనిసరి అని అన్నారు. ప్రభుత్వం బీసీల ఆవేదనను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అరిగే ముత్యాలు, ఉప్పు జస్వంత్, నీరుడి యాదగిరి, రామ్ చరణ్, యాదగిరి, బిక్షపతి, గౌస్ తదితరులు పాల్గొన్నారు. బంద్‌కి స్థానిక ప్రజలు, వ్యాపారవేత్తలు, యువత విస్తృత మద్దతు తెలిపారు.

## బస్తీబాటు ద్వారా ప్రజల మనసుల్లో విశ్వాసం కలిగించడం మా లక్ష్యం





హయత్ నగర్, మేజర్ న్యూస్: బస్తి పాట ద్వారా ప్రజల మనసుల్లో తమ పరిపాలనపై విశ్వాసం కలిగించడమే తమ లక్ష్యం అని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని హయత్ నగర్ ప్రాంతంలోని శివం హిల్స్, వీరన్న గుట్ట, కెవిఎన్ రెడ్డి నగర్ కాలనీలలో ఆయన భక్తి పాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీలో సంక్షేమ సభ్యులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలపై ఆరా తీశారు. అనంతరం డివిజన్ పరిధిలో నాలుగు ఐదు నెలలుగా లో వోల్టేజ్ సమస్యలు పరిష్కరిస్తూ కొత్త ట్రాన్స్ఫార్ మర్ ఏర్పాటుచేసి సమస్యను పరిష్కరిస్తున్న ఏఈ మిర్జా ఉద్దీన్ ఖాద్రి, సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో అధికారులు ఏఈ, లైన్మెన్, జై ఎన్ ఎమ్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాగంటి సునీత గోపీనాధ్‌ను గెలిపించండి

### పావనం శివ శంకర్ మాల (బొట్టు శివ )



బోరబండ, మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల సంబంధించి బోరబండ డివిజన్ ఎస్ ఆర్ టి నగర్లో ఎన్నికల ప్రచారం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజవర్గం అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించుకుందాం అని ప్రజలు కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో పావనం శివ శంకర్ మాల ( మీ బొట్టు శివ ) మహమ్మద్ షాకీర్ జావిద్ పాషా అన్వర్ సర్వర్ అబ్బాస్ నారాయణరెడ్డి పద్మ సునీత సుధాకర్ పాల్గొన్నారు